నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

సోమవారం | అక్టోబర్ 09, 2023 | www.navatelangana.com

వసతి గృహంను డీఎంహెచ్ఓ అప్పయ్య సందర్శన

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలంలోని గడిగడ్డలోని ఎస్టీ బాలికల వసతి గృహాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదివారం సందర్శించారు. వసతి గృహంలో రాయనిగూడెం పీహెచ్‌సీ డాక్టర్లు ప్రేమ్ సింగ్, నవ్య, సిబ్బందితో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 101 మంది విద్యార్థులను పరీక్షించగా 38 మందికి ఫ్లూ జ్వరాలు, దగ్గు, జలుబు తదిర వాటితో బాధపడుతున్నట్టు గుర్తించారు. డీఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. జ్వరాలతో ఉన్నవారిని సిక్ రూములో ఉంచాలని నేడు(సోమవారం) సబ్‌సెంటర్‌కు పంపించాలని, అవసరమైన వారికి వైద్య పరీక్షల కోసం ములుగు జిల్లా ఆసుపత్రికి పంపించాలని వార్డెన్‌కు సూచించారు. అనంతరం వసతి గృహంలోని తాగునీటి వసతులను, పైపుల లీకేజీలను మరమ్మతులు చేయించాలని అన్నారు. వంట చేసే ప్రదేశంను సందర్శించి పరిశుభ్రత పాటించాలని అన్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారము అందించాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరసమ్మ, సావిత్రి, హాస్టల్ స్టాఫ్ నర్స్ గంగ, వార్డెన్ ఓదెమ్మ పాల్గొన్నారు.

ముగిసిన బొడ్డెమ్మ సంబరాలు

నవతెలంగాణ-మహాదేవపూర్



సర్వప్రాణులకు ఆధారబూతమైన మట్టిని పిల్లలకు ఆరాధించే తత్వాన్ని నేర్పించే తెలంగాణ సంస్కృతి బొడ్డెమ్మ ఆశ్వయుజ మాస పౌర్ణమి నుండి బహుళ నవమి వరకు 9 రోజుల పాటు మహదేవ పూర్ శిశుమందిర్‌ఇంగ్లీష్ మీడియంలో ఏర్పాటు చేసిన బొడ్డెమ్మను శనివారం నిమజ్జనం చేశారు. చివరి రోజున విద్యార్థి నులు ఉత్సాహంగా బొడ్డెమ్మ ఆడగా, మాతాజీలు బొడ్డెమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఏటూర్‌నాగారం డివిజన్ కేంద్రంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు

- ఉత్తర్వులు జారీ చేసిన చేసిన తెలంగాణ ప్రభుత్వం
- మంత్రులతోపాటు,ఎమ్మెల్సీ పోచంపల్లికి బీఆర్ఎస్ శ్రేణుల కృతజ్ఞతలు

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లాలోని ఏటూర్‌నాగారం మండల కేంద్రాన్ని శనివారం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయగా అదే ఏటూరునాగారంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏటూర్‌నాగారం కేంద్రంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతో ఏజెన్సీ మండలాల ఎటునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయి గూడెం మండలాల ప్రజలు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగితే అనేక సందర్భాల్లో గిరిజన ప్రజలు సర్వస్వం కోల్పోయేది. ఏజెన్సీ ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగితే ములుగు నుంచి ఫైర్ ఇంజన్ వెళ్ళల్లాలంటే కాలి బూడిదైనా తర్వాత అక్కడికి వెళ్ళేది. చాలా సందర్భాల్లో ప్రజాప్రతినిధులు, అక్కడి ప్రజలు ఏటూర్‌నాగారం కేంద్రంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆందోళన చేశారు. గతంలో కమలాపూర్ లోని రేయిన్స్ ఫ్యాక్టరీలో ఫైర్ ఇంజన్ ఉండేది, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగితే అది ఉపయోగపడేది.రేయిన్స్ ఫ్యాక్టరీ మూతపడిన తర్వాత అక్కడి ఫైర్ ఇంజన్ లేకపోవడంతో అనేక గిరిజన కుటుంబాలు అగ్ని ప్రమాదాలతో నష్టపోయాయి. ఎట్టకేల ప్రభుత్వం ఏటూరు నగరం కేంద్రంగా ఫైర్ స్టేషన్ మంజూరు చేయడం ఆ ప్రాంత ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు. ఫైర్ స్టేషన్ మంజూరు చేసినందుకు ఆ ప్రాంత బీఆర్ఎస్ పార్టీ నేతలు, జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు, ఆ ప్రాంత ఎంపీపీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్లు ఏరువా సతీష్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వనదేవతలను దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మెన్

నవతెలంగాణ- తాడ్వాయి



మేడారంలోని సమ్మక్క-సారలమ్మ వనదేవతలను ఆదివారం సతీ సమేతంగా బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, సతీమణి సుధశ్రీ, బంధుమిత్రులతో కలిసి దర్శించుకు న్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగటిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు పసుపు, కుంకుమ,చీరే,సారే సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. సమ్మక్క-సారలమ్మలను దర్శించుకోవడం గొప్ప అనుభూతి కలిగించిందని, మానసిక ప్రశాంతత కలిగిందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జెట్ స్పీడ్‌తో అమలవుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రగతిని సమతుల్యంగా కొనసాగిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదలకు దశలవారీగా తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు.

నూతన అటవీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

జీఓ-3 పునరుద్ధరించాలి : తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం

నవతెలంగాణ-మల్హర్‌రావు /మహాముత్తారం



కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన అటవీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకో వాలని, జీఓ-3 వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్ షా ఆదివాసీ ప్రాంతం ఆదిలాబాద్ జిల్లాలో ఈనెల 10వ తేదీన పర్యటిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతంలో 100శాతం ఆదివాసీలకు ఉద్యోగాలు కల్పించే జీవో- 3 రద్దు చేయడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలు ఉద్యోగాలకు దూరం అవుతున్నారన్నారని అన్నారు. కేంద్రం బీజేపీ ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో నెంబర్ 3 ని పునర్ధరించాలని డిమాండ్ చేశారు, కేంద్ర బీజేపీ తీసుకొచ్చిన జాతీయ నూతన అటవీ చట్టం అమలు జరిగితే పర్యావరణానికి, ఆదివాసులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే 1000 హెక్టార్ల వరకు కార్పొరేట్లకు ఈ చట్టం అప్పనంగా కట్టబెడుతుందని విమర్శించారు. అటవీ ప్రాంతంలోని గూడాలు మొత్తం అటవీ నుండి గెంటి వేయబడతాయని అన్నారు. గ్రామ సభకు కూడా ప్రాధాన్యత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు, అటు పర్యావరణానికి నష్టం చేకూర్చే చట్టాలను తీసుకొస్తూ ఆదివాసి ప్రాంతంలో పర్యటించడం సిగ్గు చేటన్నారు. ఆదివాసి ప్రాంతంలో పర్యటించినంత మాత్రాన ఆదివాసులకు ఏం ప్రయోజనం చేకూరదని అన్నారు. ఆదివాసి ప్రాంతంలో పర్యటించాలనుకుంటే ముందు ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో-3 పునరుద్ధరించాలని, నూతన అటవీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆదివాసులు అడుగడుగునా అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పోలం చిన్న రాజేందర్ మరియు తోట చందన, రాజేశ్వరి, రామినేని శ్రీలత,మల్లక్క, పోలం రాజక్క, జంగ పోసక్క,కండెల లక్ష్మీతోట. పవన్ తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ శ్రేణుల్లో ... జోష్...

మంత్రి కేటీఆర్ రాకతో భూపాలపల్లిలో వెలిసిన ఫ్లెక్సీలు

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు మంత్రి కేటీఆర్ జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. దీంతో స్థానిక బీఆర్ఎస్ నేతల్లో జోష్ నెలకొంది. పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, హోర్డింగులు తోరణాలు కట్టి గులాబీమయం చేశారు. భారీగా స్వాగత ఏర్పాట్లు జరుగుతున్నాయి. జయశంకర్, అంబేద్కర్ కూడలిలో బీఆర్ఎస్ జెండాలు రెపరెపలాడుతున్నాయి. భూపాలపల్లి శివారు ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం వరకు ఘనంగా స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | అక్టోబర్ 09, 2023 | www.navatelangana.com

ఉపాధ్యాయుడు నాగేందర్‌కు బెస్ట్ టీచర్ అవార్డు ప్రధానం

నవతెలంగాణ-మట్టెవాడ



నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయుడు వేముల నాగేందర్‌కు బెస్ట్ టీచర్ అవార్డు లభించింది. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బిర్లా ఓపెన్‌మైండ్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగేందర్ బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు నాగేందర్ మాట్లాడుతూ.. అవార్డు లభించినందుకు తనకు సంతోషంగా ఉందని నాపై వృత్తి పరంగా మరింత బాధ్యత పెరిగిందన్నారు. అవార్డు అందుకున్న వేముల నాగేందర్‌ను స్నేహితులు కత్తెర పల్లి వేణు, యాకయ్య, గుండు శ్రీధర్, బాసాని శ్రవణ్, కత్తెరపల్లి కిరణ్, అన్న రాజ్‌కుమార్, కమలాకర్, కుటుంబసభ్యులు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్‌క్లబ్ గవర్నర్ వెంకటేశ్వర్‌రావు, సభ్యులు, ఉపాధ్యాయులు, ఓపెన్ మైండ్స్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యా య బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంహెచ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-వరంగల్



ఎన్ ఎం హెచ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేషనల్ హెల్త్ మిషన్, స్టేట్ జనరల్ సెక్రటరీ రామా రాజేష్ ఖన్నా అన్నారు.వరంగల్ నుండి హైదరాబాద్ లో జరిగే ధర్నాకు బయలు దేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలోని సుమారు 17వేల ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం కనీస వేతనాలు ఉద్యోగ భద్రత , ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయకుండా నిర్లక్ష్యానికి గురిచేయడం సమంజసం కాదన్నారు. పి.ఆర్.సి. ని 2023 జులై నెలలో అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ పీ.ఆర్.సి. ప్రకారం వేతనాలు పెంచి రెగ్యులర్ చేయాలని పెండింగ్ లో ఉన్న 7 నెలల ఏరియర్స్ వెంటనే చెల్లిం చాలని , నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.



బల్దియా ను వదలరు.. కదలరు

- ఏండ్ల తరబడి ఒకే విభాగంలో విధులు
- అక్రమార్గం వీడని కొందరు అధికారులు
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయంలో కొన్ని ముఖ్య విభాగాల్లో నాలుగు ఏండ్ల నుండి ఒకే విభాగంలో విధులు నిర్వర్తిస్తూ తమ ఇష్టాను రీతిగా వ్యవహ రిస్తున్నారని పలువురు అనుకుంటున్నారు. ఇలా చాలా ఏండ్ల నుండి ఒకే విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల పైన పర్యవేక్షణ లేక పోయే సరికి కొంత మంది ఉద్యోగులు అక్రమంగా సంపాదించు కుంటున్నారన్న వాదనలు వినిపిస్తు న్నాయి.ప్రతి ఉద్యోగి రెండు ఏండ్ల కు ఒక్క సారి బదిలీలు జరగాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఆవిధంగా బదిలీలు జరిగక పోయే సరికి నాలుగు ఏండ్ల మించి ఉన్నవారిలో కొంత మంది అధికారుల ఆగడాలు శృతి మించి పోతున్నాయా అనే సంశయాలు కలుగక మానదు. కార్పొరేషన్ లో అంతర్గత బదిలీలు చేసినప్పటికీ బల్దియా ముఖ్య విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న కమిషనర్ క్యాంప్ ఆఫీస్, హెల్త్, సాధారణ పరిపాలన విభాగం, కార్పొరేషన్ సెక్రటరీ, మెప్మా, జనన మరణ విభాగంలో సుమారు ఏండ్ల పై బడి కొనసాగుతున్న అధికారులు అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. జనన మరణ విభాగంలో పేర్లలో తప్పులు దొర్లినా, పేర్లు మార్చాలన్న ఓ పైరవీ కారిని ని పెట్టుకొని నాలుగు నుండి ఐదు వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ పేషి నుండి సీసీ వరకు, అదేవిధంగా బల్దియా కు సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని కంప్యూ టర్ లో నిక్షిప్తం చేసే విభాగంలో కాంట్రాక్ట్ సిబ్బంది చేతుల్లోనే ఉందని ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారని పలువురు అను కుంటున్నారు. గతంలో కూడా ఆయా విభాగం లో చాలా ఏండ్ల నుండి కొన సాగిన అధికా రుల్లో కొంత మంది అక్రమ బాట పట్టి కోట్ల రూపా యల ను కొల్ల గొట్టిన వారు లేక పోలేదు. ఆయా విభాగంలో ఉన్న అధికారులను బదిలీలు చేయక పోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్ల బలమైన కారణాలు ఉన్నాయేమో అని పలువురు అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమై నప్పటికీ ఏండ్ల తరబడి ఉంటున్న అధికారులను ఎవరెవరో గుర్తిం చి బదిలీ చేయాలని పలువురు చర్చించుకుం టున్నారు.

దసరా ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద దసరా ఉత్సవ ఏర్పాట్లను కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్ ఆధ్వర్యంలో ప్రతినిధులు పరిశీలించారు. ఈసం దర్భంగా దసరా ఏర్పాట్లు, ఉత్సవానికి హాజరవుతున్న ప్రజలకు కల్పించవలసిన ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్ దసరా ఉత్సవ సమితి కన్వీనర్ బయ్య స్వామి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్ ప్రతినిధులు గుల్లపెల్లి రాజ్ కుమార్, ఆర్టీఏ మెంబెర్ గోరంటల మనోహర్, మాజీ కార్పొరేటర్ బోట్ల సదానందం. గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్ కొలారియా, తదితరులు పాల్గొన్నారు.

కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడికి ఘన సత్కారం

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ఏర్పాటు చేస్తున్న సాంస్కృతిక కార్యక్ర మాల్లో రాష్ట్రాల్లోని కళాకారులకు అండగా ఉంటూ ఏటా ఎన్నో సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను చేపడుతున్న కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్) ను తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికష్ణ శనివారం రవీంద్ర భారతి హైదరాబాద్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి తాను స్వయంగా ప్రచురించిన బతుకమ్మ పాటలు చరిత్ర సంస్కృతి పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికష్ణ మాట్లాడుతూ కళాకారులు కూడా ఎన్నో ప్రతిబంధకాలు ఉన్నా ఉత్సాహంగా కళలను ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కళాకారుల అభివద్ధికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ కళాకారులకు అండగా ఉంటుందన్నారు.కళాకారుల్లోని ప్రతిభను ప్రోత్సహించేందుకు కరుణశ్రీ ఈవెంట్స్ చేపడుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను అభినందించారు.ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్) మట్లాడుతూ శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నత్య, యక్ష గానం,ఒగ్గు డోలు ,కోలాటం, కళారూపాలకు తెలంగాణా ప్రభుత్వం భాష సంస్కృతిక శాఖ,భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికష్ణ సహకారం అందించడం సంతోషదాయకమన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ప్రభుత్వ కార్యదర్శి కేఎస్ శ్రీనివాసరాజుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

కికెట్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు

కొండపర్తి గ్రామంలో ఆదివారం అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధనపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్, ఫౌండేషన్ చైర్మన్ అరూరి విశాల్‌ల ఆదేశాల మేరకు గ్రామ యూత్ సభ్యులకు, క్రికెట్ కిట్లు, వాలీబాల్ నెట్లు యువకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల బీఆర్‌ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మారుపట్ల నరేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు గూబ అరుణ్, గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్‌సన్, దార్గ సొసైటీ వైస్ చైర్మన్ మదాసు బాబు, జిల్లా ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు కట్కూరి సునీల్ (బ్రైసన్),గ్రామ వార్డు సభ్యులు కట్కూరి స్వాతి చంద్రమోగిలి,మాదాసు రజినీ, వేణు, బర్ల శ్రావన్, గ్రామ మేస్త్రి సంఘం జిల్లా అధ్యక్షుడు ముల విరనరసింహులు, గ్రామ మేస్త్రి సంఘం అధ్యక్షుడు నిరటి కుమారస్వామి, గ్రామ నాయకులు గువ్వల శేఖర్, గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట సాంబ రాజు, స్వామి , అరున్, వీరాస్వామి, , వినయ్, రాజశేఖర్, మనిపాల్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు భూపాలపల్లి, పరకాల, తొర్రూరులో మంత్రి కేటీఆర్ పర్యటన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూపాలపల్లి, పరకాల, పాలకుర్తి నియోజకవర్గాల్లో సోమవారం బిఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ (ఐడిఓసి)ని మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. పరకాల నియోజకవర్గంలోని పరకాల మున్సిపాల్టీ పరిధిలో రూ.114.65 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చడానికి రూ.17.50 కోట్లతో చేపట్టనున్న పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తారు. తొర్రూరులో ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించనున్నారు. భూపాలపల్లి, పరకాల, తొర్రూరులలో బహిరంగసభల్లో మంత్రి కేటీఆర్ ప్రసంగించనున్నారు. ఈ సభలను విజయవంతం చేయడానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు. అధికార యంత్రాంగం సభ సక్సెస్‌కు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగింది.

బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, పరకాల, పాలకుర్తి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 10.15 గంటలకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ (ఐడిఓసి)కి చేరుకుంటారు. తొలుత ఐడిఓసిని మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారు. డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించాక, సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి కేటీఆర్ ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు పరకాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో హెలికాప్టర్‌లో రానున్నారు. పరకాల మున్సిపల్ నూతన కార్యాలయాన్ని మంత్రి ప్రారంభిస్తారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు మంత్రి కేటీఆర్ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణానికి చేరుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతోపాటు పలు ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తారు. 6.30 గంటలకు కొడకండ్లలో మిని టెక్స్‌టైల్స్ పార్క్‌కు శంకుస్థాపన చేస్తారు. అనంతరం రోడ్డు మార్గం గుండా మంత్రి కేటీఆర్ హైద్రాబాద్‌కు తిరుగుప యనమవుతారు.



● సభల సక్సెస్‌పై నజర్

త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మంత్రి కేటీఆర్ పర్యటన భూపాలపల్లి, పరకాల, తొర్రూరులో జరగడం గమనార్హం. ఈ మూడు పట్టణాల్లో బహిరంగసభలను సక్సెస్ చేసి బిఆర్‌ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలని సిట్టింగ్ ఎమ్మెల్యేలు అన్ని ఏర్పాట్లు చేశారు. పెద్ద మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించి ప్రజలు తమ నుండి చెక్కు చెదరకుండా బిఆర్‌ఎస్ అభ్యర్థులు తమదైన శైలిలో ఏర్పాట్లు చేశారు. చేసిన అభివృద్ధిని, ఇచ్చిన హామిలను నెరవేర్చి ప్రజల్లో చెరగని ముద్ర వేయడానికి బిఆర్‌ఎస్ నాయకత్వం బహిరంగసభల ద్వారా ప్రజల్లోకి ప్రచారాన్ని తీసుకుపోయే ప్రయత్నం చేస్తుంది. ఇటీవలె గ్రేటర్ వరంగల్ నగరంలోని వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో పర్యటించిన మంత్రి కేటీఆర్ ఈనెల 6వ తేదీన పర్యటించి రూ.900 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన విషయం విదితమే. తాజాగా భూపాలపల్లి, పరకాల, తొర్రూరు పర్యటనకు మంత్రి కేటీఆర్ రానుండడంతో పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది.

ఆదుకునే ప్రభుత్వాన్ని ఆదరించాలి: ఎమ్మెల్యే నరేందర్

- పంట నష్ట రైతులకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-మట్టెవాడ

మార్చిలో అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులను పరామర్శించి ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయాన్ని ప్రకటించినట్లుగా రైతులకు సుమారు 33 లక్షల రూపాయల విలువగల 361 చెక్కులను రైతులకు అందించడం జరిగిందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దక్పథంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు నష్టపోయిన రైతులను పరామర్శించి పరిహారం ప్రకటించగా అందులో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ రంగశాయిపేటలో సుమారు 33లక్షల విలువైన 361 పంట నష్ట చెక్కులను ఆదివారం రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని రైతులు బాగుండాలని రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు అందిస్తున్నారని కాళేశ్వరం నీళ్లు అందించి తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని ఎమ్మెల్యే అన్నారు. నాడు ఎండిన బీళ్లు రైతన్నల ఉరికొయ్యలకీ ప్రాణం తీసుకునేదని వ్యవసాయం దండగ అన్న రోజుల నుండి వ్యవసాయం పండుగలా మార్చాలని కేసీఆర్ గారి దఢ సంకల్పంతో నేడు తెలంగాణ రాష్ట్రం గొప్పగా విలసిల్లుతున్నదని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. ఖిలా వరంగల్ రైతుల భూముల సర్వే నంబర్లు తారు మారయ్యి ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదని



రైతులు తెలపడం జరిగిందని వారందరీ సమస్య పరిష్కారం చూపే జిమ్మేదారి తనదని రాబోయే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి అయిన తన కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ, సురేష్,బైరబోయిన ఉమా దామోదర్, యాదవ్,పిఏసిఎస్ చేర్మెన్,మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్దన్,డివిజన్ అధ్యక్షులు,అధికారులు,రైతు సంఘ నాయకులు,రైతు బంధు సమితి నాయకుకు,ముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.

యువజన సంఘాలకు క్రీడా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రం లోని అల్లూరి యూత్, ముదిరాజ్ యూత్, పద్మశాలి యూత్, అభ్యుదయ యూత్, గౌడ సంఘం యూత్, ప్రతాప్ యూత్, వేణు గోపాల స్వామి యూత్, గుడి వంపు యూత్, అంబేడ్కర్ యూత్, సంఘాల సభ్యుల కు స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు ఆదివారం క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్దన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, వీరితో పాటు ఆయా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం లోని గోరుగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్, అలాగే హట్యా తండాలో సర్పంచ్ నీలమ్మ వెంకట్రాం యువకులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు బానోతు రమేష్ నాయక్, మోహన్, శ్రీనివాస్, ప్రకాష్, భాస్కర్, సుమన్, నెహ్రూ, వీరన్న రవి, నవీన్, యూత్ నాయకులు మారుతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు భద్రత భరోసాగా పాలన కొనసాగాలి





- మూడో పంట లక్ష్యంగా సాగు నీరు..
- నీళ్లు తెచ్చి రెండు పంటలు గ్యారెంటీ చేశాం
- మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ
- ప్రమాణ స్వీకరణోత్సవంలో ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట

మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం రైతులకు భద్రత, భరోసాగా నిలిచి కీర్తి ప్రతిష్టలు పెంచాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం మార్కెట్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకరణోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. మార్కెట్ కమిటీ రైతులు పండించిన పంటోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు, వ్యాపారులను సమన్వయం చేస్తూ ముందుకు సాగాలన్నారు. రైతులు సుభిక్షంగా ఉండాలని వ్యాపారులు ఆకాంక్షించాలని సూచించారు. పార్టీలో అవకాశాలు అనేది కొందరికే దక్కుతాయని అనేక అంశాలను పరిగణంలోకి తీసుకొని ప్రాధన్యత కల్పించాల్సి వస్తుందన్నారు. అవకాశాలు రాని వారిని తక్కువ ప్రాధన్యత ఉంటుందని భ్రమ పడాల్సిన అవసరం లేదన్నారు. ఆయా సామాజిక తరగతుల వారిగా అందరికి అవకాశాలు దక్కుతాయని తెలిపారు. తన 30 యేండ్ల రాజకీయ చరిత్రలో అనేక కష్టాలు, త్యాగాలు చేస్తూ నిరీక్షించినందునే ఈ రోజు ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే అయ్యే అదృష్టం దొరికిందన్నారు. పేద కుటుంబానికి చెందిన పొన్నం మొగిళికి చైర్మన్‌గా ఏకాభిప్రాయం వచ్చిందని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవకాశాలు రానివారందరిని కడుపులో పెడుకొని కాపాడుకుంటానని హామీనిచ్చారు.

- నాడు కాల్వలు మాత్రమే తవ్వి వదిలేశారు..
- మేము నీళ్లు తెచ్చి రైతుల కాళ్లు కడిగాం..

50 యేండ్లగా పాలన సాగించిన వారు కాల్వలు మాత్రమే తవ్వి వొదిలేస్తే నిర్జీవంగా ఉండిపోగా కేసీఆర్ ప్రభుత్వం నీళ్లు తెచ్చి రైతుల కాళ్లు కడిగిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంలో నర్సంపేట కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. దేవాదుల ఎత్తిపోతలతో రంగయ చెరువు, పాకాల, ఎస్సారెస్పీ కాల్వల ద్వారా 200లకు పైగా చెరువులను నింపి రెండు పంటలు గ్యారెంటీగా సాగయ్యేలా చరిత్ర సృష్టించామన్నారు. మూడో పంట వైపు అడుగులు వేయడానికి తగిన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఇదే కాకుండా ప్రకృతి వైపరీత్యాలతో రెండు దఫాలుగా నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందజేసి అండగా నిలిచామన్నారు. 50 వేల మంది రైతులకు ఇన్‌పుడ్ సబ్సిడీ అందశామన్నారు. సామాన్య రైతుకు ఎంతటి మానసిక ఒత్తిడి లోనౌతాడో ఓ రైతు బిడ్డగా తెల్సు అన్నారు. కష్టాల్లో ఉన్న రైతుకు మరింత ఆదుకోవడానికి నర్సంపేట రైతులను ఓదార్చడానికి వచ్చిన కేసీఆర్‌కు దండం పెట్టి రూ.75 కోట్ల విలువజేసే వ్యవసాయ ఆధునీకరణ పనిముట్లను మంజూరు చేయించానన్నారు. ఇది రాష్ట్రంలో ఎక్కడ లేదని ఒక్క నర్సంపేటకు మాత్రమే అవకాశం దక్కడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎక్కడ చందాలు, దందాలు లేవని బ్రహ్మాండంగా రైతు అభిష్టానుసారంగానే ఆధునీకరణ పరికరాలు సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. 50 యేండ్లలో ఎక్కడా లేనివిధంగా ఈ పైలెట్ ప్రాజెక్టు రైతులకు ఒక వరంగా నిలువనుందని తెలిపారు. మరో మారు తనను శక్తివంతుడిని చేస్తే రైతులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పొన్నం మొగిళి, వైఎస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరావుతో పాటు 18 మంది డైరెక్టర్‌లు పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకరణ చేశారు.జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీదర్‌రావు, బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్‌గా పొన్నం మొగిలి ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-దుగ్గొండి

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్‌గా దుగ్గొండి మండలానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పొన్నం మొగిలి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. పొన్నం మొగిలి అనే నేను మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీని కేసీఆర్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నెరవేరుస్తానని ఉద్వేగ భరితంగా ప్రమాణ స్వీకారం చేశారు.అలాగే నర్సంపేట మార్కెట్ కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ పొన్నం మొగిలి మాట్లాడుతూ దుగ్గొండి మండలానికి పరిమితమైన నన్ను ఎమ్మెల్యే వరంగల్ జిల్లాలోని రెండవ అతిపెద్ద మార్కెట్ అయినా నర్సంపేట మార్కెట్ చైర్మన్ గా ఎంపిక చేయడంతో బాధ్యత పెరిగిందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అడుగుజాడల్లో నడిచిన నాతో పాటు కమిటీ సభ్యులకు అరుదైన గౌరవాన్ని అందించారని ఆయన పేర్కొన్నారు. రైతులకు అండదండగా ఉంటూ వ్యవసాయ మార్కెట్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అలాగే బీఆర్ఎస్ పార్టీ పట్ల తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఏడిఏ శ్రీనివాస్ రావు, వ్యవసాయ మార్కెట్ ఉన్నతాధికారి ప్రసాద్ రావు, కాట్ల కోమల భద్రయ్య, సొసైటీ చైర్మన్ లు సుక్కినే రాజేశ్వర్ రావు, ఊరటి మైపాల్ రెడ్డి, పైడి,శంకేశు కమలాకర్, వెంకటేశ్వర్లు, పిండి కుమారస్వామి, మెరుగు రాంబాబు, ముదురుకోల శారద కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



రోడ్లపై మొక్క జొన్న కంకులు ఆరబెడితే చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్- మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మండలం లోని మాల్యా తండా, మూడెత్తుల తండా గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీనగర్ క్రాస్ రోడ్, దన్ మెట్ గుట్ట సమీపం లోని మూల మలుపుల వద్ద కొంతమంది రైతులు రోడ్డుపై మొక్కజొన్న కంకులు ఆరబెడుతున్నారు. దీంతో ఆ ప్రాంతాల్లో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ప్రతీసారి ఇలాగే పోలీసులు హెచ్చరించినా ఖాతరు చేయకుండా ఇప్పటికీ రోడ్లపై మొక్క జొన్న కంకులు పోస్తున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రికి రాత్రి వేళల్లో కనపడక ఎదురెదురుగా వాహనాలు రావడం, ఈచోటికి రాగానే వాహనాలను నియంత్రణ చేయడానికి పలు ఇబ్బందులు పడుతున్నారని పలువరు వాహన చోదకులు ఆరోపిస్తున్నారు. మండలం లోని ప్రతీ గ్రామంలో రోడ్లపై ఇలానే చేస్తున్నారు. దీంతో అక్కడక్కడ ఎన్నో ప్రమాదాలు జరిగాయని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రైతులకు అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు తోడ్పడాలని పలువురు కోరుతున్నారు.

మరోమారు హాక్‌థాన్‌లో సత్తా చాటిన ఎస్సార్ విద్యార్థులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయం విద్యార్థులు హాక్‌థాన్‌లో మరోసారి తమ సత్తా చాటుకొని విజ్ఞాన రంగానికే సవాల్‌గా నిలిచారని ఎస్సార్ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ దీపక్ గార్గ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విజ్ఞాన రంగంలో సాంకేతిక కోడింగ్ ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. ఎన్నో అవకాశాలు అందుకోగల ప్రాముఖ్యత విద్యార్థులకు అందిస్తూ ఎస్సార్ విశ్వవిద్యాలయాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబడడానికి దోహదపడేవిధంగా హాక్‌థాన్ దిక్సూచిగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగా దాదాపు 900 మంది విద్యార్థులు తృతీయ సంవత్సరం విద్యార్థులకు వారిలో సాంకేతిక పరిజ్ఞాన పటిమను పరీక్షించే హాక్‌థాన్ కార్యక్రమం నగరంలో నైపుణ్యతను కలిగిన విద్యను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ విశ్వవిద్యాలయం సీఎస్సీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శశికళ, డాక్టర్ సురేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రవికుమార్, రవిచైతన్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు

నవతెలంగాణ-దామెర



సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే ముదిరాజ్ ఆత్మగౌరవ మహాసభకు దామెర మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీగా ముదిరాజ్ కులస్తులు తరలి వెళ్లారు. మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ సీనియర్ నాయకులు మాజీ డైరెక్టర్ ఆలేటి లింగమూర్తి మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు రాష్ట్రంలో అధిక జనాభా ఉన్నప్పటికీ రాజకీయపరంగా సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజుల ఐక్యతకు కులస్తులు కలిసికట్టుగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సీనియర్ నాయకులు ఆలేటి జనార్ధన్, పిట్టల మొగిలి, రాజు, మహేందర్, గోల్కొండ రవి, అభిలాష్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



14వ రోజు బతుకమ్మ ఆడుతూ ఆశా వర్కర్ల నిరసన

నవతెలంగాణ-హన్మకొండ

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న ఆశాలు ఆదివారం ఏకశిలా పార్కు వద్ద బతుకమ్మ ఆడుతూ నిరసనను వ్యక్తం చేశారు. కేసీఆర్ కేటీఆర్ మనసులు మార్చాలని ఆశలతో వెట్టిచాకిరి ఆపాలని కనీస వేతనాలు ఇవ్వాలని ఆశాల పనికి గుర్తింపు ఇవ్వాలని ఉయ్యాల రూపకంగా పాటలు పాడుతూ మూడు గంటల పాటు నిరసన వ్యక్తం చేయడం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవాధ్యక్షులు రాగుల రమేష్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఆశాలు, యూనియన్ల పట్ల యూనియన్ నాయకుల పట్ల అనుచితంగా అమర్యాదగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని తన మాటలని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు హనుమకొండ పర్యటన సందర్భంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆశలకు వేతనాలు ఇస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాడని ఆయన తెలిపారు ప్రభుత్వం ఇప్పటికైనా ఆశా యూనియన్ తో చర్చలు జరిపి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రమేష్ డిమాండ్ చేశారు. 14 రోజులైనా ప్రభుత్వం స్పందించకపోవడంతో చలో హైదరాబాద్ కార్యక్రమానికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు పిలుపునిచ్చిందని వేలాదిమంది చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు యాకూబీ , సిహెచ్ శ్రీవాణి, కరుణలత, సుభాషిని, జె.శ్వేత, సింగారపు రమ, పద్మ పుష్ప ,రూప, శారద లతో పాటు ఆశాలు పాల్గొన్నారు.

కనుల పండుగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-వేలేరు

జెడ్పిహెచెస్ వేలేరు 1985-86వ బ్యాచ్ కు చెందిన పదవ తరగతిపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల 1985-86వ బ్యాచ్ కమిటీ వి రవీందర్ రెడ్డి , మొగిలిచెర్ల చంద్రమౌళి, ప్రసాద్, శ్రీలక్ష్మి ,మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా వారి ఉపాధ్యాయులైన గౌరీశెట్టి ఈశ్వరయ్య, సి.శాంతయ్య, వి.మల్లయ్య, ఎం ఆగయ్య, వి.వెంకటరెడ్డి.ఆర్.సుదాకర్ రెడ్డి, వి.రాజిరెడ్డిలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అటు చదువు చెప్పిన ఉపాధ్యాయులు తోటి మిత్రులు ఒకరినొకరు కలవడంతో ఆశ్చర్యానికి,ఆనందానికి గురైనారు .ఒకరినొకరు ఏ స్థాయి లో స్థిర పడ్డారో తెలుసుకొని పాత జ్ఞాపకాల ఓడి లో మునిగి పోయి చిలిపి పనులు,క్లాస్ రూమ్ సంఘటనలు ఒకరి ఒకరు గుర్తుకు చేసుకుంటూ నవ్వుల ఉయ్యాలలో తేలియాడారు. బ్యాచ్ లో కొందరు పరమపదించిన విషయాన్ని తెలుసుకొని కన్నీటిపర్వంలో నిండిపోయారు. అనంతరం ఎప్పటికి మనం ఇలాగే కలుసుకొని ఒకరినొకరం తోడుగా నిలబడుతూ అండగా ఉంటూ మనమందరం సంవత్సరానికి ఒక సారి ఇలా కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలలో హసన్‌పర్తి టీఎస్ఆర్‌జేసీ బాలికల హవా

- వివిధ క్రీడా విభాగాల్లో 55 మంది క్రీడాకారిణీల ఎంపిక
- టీఎస్ఆర్‌జేసీ చరిత్రలోనే ఇదే తొలి విజయం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట తెలంగాణ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు శనివారం జేఎన్ఎస్, ఎల్‌బీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో వివిధ విభాగాలలో 55 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఇందుమతి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థినీల అభినందన సభలో ఆమె మాట్లాడారు. హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియం, ఎల్‌బీ కళాశాలలో నిర్వహించిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2023 జిల్లా స్థాయి పోటీలలో అండర్-19 విభాగంలో కళాశాలకు చెందిన 55 మంది క్రీడాకారులు వివిధ విభాగాలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికకావడం హర్షణీయమన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికకావడానికి కృషి చేసిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఆకుతోట సాంబయ్య, అధ్యాపక సిబ్బంది, గేమ్స్ లీడర్లతో పాటు విద్యార్థులు వివిధ క్రీడా విభాగాలలో శిక్షణ పొందేందుకు గ్రౌండ్‌తో పాటు కోచ్‌లుగా వ్యవహరించిన కిట్స్ కళాశాల యాజమాన్యం కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, పింగిళి రమేష్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డిలకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా విభాగాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన 55 మంది క్రీడాకారులు రాబోయే పోటీలలో అద్భుత విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆకుతోట సాబయ్య, సీనియర్ అసిస్టెంట్ రమణ, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్, లైబ్రరీయన్ వెలిశోజు సురేష్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రూ.ఐదు లక్షలతో బాత్‌రూం కూడా నిర్మాణం కాదు

- అలాంటిది కాంట్రాక్టర్ డబుల్ బెడ్రూమ్ కట్టించి ఇచ్చాడు
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్



ఇప్పుడున్న పరిస్థితులలో రూ.5 లక్షల రూపాయలతో బాత్రూం కూడా నిర్మాణం కాదని..అలాంటిది కాంట్రాక్టర్ జనగాం సాంబయ్య డబుల్ బెడ్రూమ్ లు కట్టించి ఇచ్చాడని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు .ఆదివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో 22 డబుల్ బెడ్‌రూమ్‌లను లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గృహప్రవేశం చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ బీరం శ్రీలత రామకష్టారెడ్డి అధ్యక్షత ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అనేక నిధులు తెచ్చి గ్రామాలను ఆదర్శంగా అభివృద్ధి చేసింది నేనేనని తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి నేతలను తరిమికొట్టండని ఎమ్మెల్యే ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్,బిజెపి పార్టీల నేతలు మేమంటే మేము గెలుస్తామని ఉత్సాహంతో ఊగుతున్నారని వారు గతంలోనే నా చేతుల్లో చిత్తుచిత్తుగా ఓడిపోయారని గుర్తుచేశారు.. ఇప్పుడు మళ్లీ వచ్చి ఏం చేస్తారని.. నన్ను ఢీకొట్టే దమ్ము ఉందా ఎవరికన్నా అంటూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎద్దేవా చేశారు. నిరుపేదలందరికీ గృహాలు ఇచ్చాం, అడిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించాం, సీసీ రోడ్లు వేసి గ్రామాలని ఆదర్శంగా తీర్చిదిద్దామని ఇంతకంటే ఇక్కడ చేసేది ఏముందనిన్నారు. కాంగ్రెస్ నేతలు చెప్పే మాయ మాటలు నమ్మవద్దని మీకు కావలసిన పథకాలు మరిన్ని అందిస్తానన్నారు. జనగాం సాంబయ్య సేవలు మరువలేనివని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కొనియాడారు. పరకాల నియోజకవర్గంలో ఇక్కడ బిజెపికి విత్తనమే లేదని తెల్ల లాగులు వేసుకొని వస్తారు మీ ప్రధానమంత్రి ఏమి చేశారని నిలదీయండని అన్నారు. గ్రామాల్లోకి తిరగకుండా బిజెపి నేతలను తరిమికొట్టాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, డిప్యూటీ తహసీల్దార్ బత్తిని సంగీత, డి.ఈ లింగారెడ్డి, ఎఇ లత, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్కతాళ్ళ రవీందర్, దుంపలపల్లి బుచ్చిరెడ్డి, కంతాల కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, వంగాల భగవాన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కమల రాజేశ్వరరావు, బలరాం, ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ

- ఐదేళ్లలో రూ.185 కోట్లతో
- అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు
- అభివద్ధి పనులకు నేడే ప్రారంభోత్సవం

నవతెలంగాణ-డెస్క్

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సంకల్పం ఆరూరి పట్టుదలతో వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రగతి పథంలో ప్రయాణిస్తుంది అని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నూతన రాష్ట్రంలో అభివద్ధి ధ్యేయంగా పరిపాలన సౌలభ్యం అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు రాష్ట్రంలో ఉన్నటువంటి మేజర్ గ్రామపంచాయతీలను ఐటీ మంత్రి కేటీఆర్ సహకారంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపాలిటీలుగా ఉన్నతీకరించి అభివద్ధి చేయాలనే సంకల్పంతో మునిసిపాలిటీలు ప్రకటించారు. అందులో భాగంగా అగస్టు 2, 2018న వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రాన్ని నూతనంగా మున్సిపాలిటీగా ప్రకటించారు. వర్ధన్నపేట కేంద్రంతోపాటు బీసీ తండా ఇతర ఎనిమిది తండాలను కలుపుకొని 41 4 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో వర్ధన్నపేట మున్సిపాలిటీగా రూపుదిద్దుతుంది. మున్సిపాలిటీగా ఏర్పడిన ఐదేళ్లలో రూ.185 కోట్లతో అభివద్ధి పనులు చేపట్టి ముందు వరుసలో వర్ధన్నపేట నిలపడానికి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి దయాకర్ రావు ల సహకారంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నిరంతరం మున్సిపాలిటీ చైర్ పర్సన్ అంగోత్ అరుణ, వైస్ చైర్మన్ ఎలందర్ రెడ్డి, కార్యవర్గంతో పాటుగా గత కమిషనర్ గుడిసెల రవీందర్, సిబ్బంది సహకారంతో కషి చేయడం జరిగిందని తెలిపారు.

బీకేఎంయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



- జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు

నవతెలంగాణ-హన్మకొండ

భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ 15వ మహాసభలు నవంబర్ 2 నుండి 5 వరకు బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జరుగనున్నాయని మహాసభల జయ ప్రధానికి కృషి చేయాలని బి కే ఎం యు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకట్రాములు ప్రసంగిస్తూ దేశ నలుమూలల నుండి భూమికోసం భుక్తి కోసం సామాజిక న్యాయం కోసం జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన కాకలు తీరిన వ్యవసాయ కార్మికోద్యమ నేతలు మహాసభలలో పాల్గొంటారని మహాసభ నవంబర్ రెండవ తేదీన లక్షలాది మందితో జరిగే బహిరంగ సభతో ప్రారంభమవుతుందన్నారు . గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తీవ్రమైన సంక్షోభానికి నెట్టివేసి రైతాంగానికి ,వ్యవసాయ కార్మిక వర్గానికి తీరనిద్రోహంచేస్తున్నదన్నారు .ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కోట్లాదిమంది వ్యవసాయ కార్మికుల నోట్లోమట్టికొడుతున్నదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణతో పాటు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని సాధించేందుకు పోరాట కార్యక్రమాలనుమహాసభలోరూపొందించడం జరుగుతుందన్నారు. మహాసభల ప్రాధాన్యత గురించి విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ సమితి సభ్యులు మోతె లింగారెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెలఎల్లేష్, జిల్లాప్రధాన కార్యదర్శి కర్రెలక్ష్మణ్, అధ్యక్షులు మంచాల తిరుపతి నాయకులు మునిగాల భిక్షపతి, బి.రాజమణి, మహేందర్, బొట్టు బిక్షపతి , గోక రాజయ్య, కోహెడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఫ్యాషన్ ఐకాన్-2023

- సీఎంఆర్ ఆధ్వర్యంలో కోడం కన్వెన్షన్ లో బ్యూటీ పేజెంట్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా





మన వరంగల్‌లో సీఎంఆర్. ఆధ్వర్యంలో బ్యూటీ పేజెంట్ (ర్యాంప్ వాక్)ను కోడం కన్వెన్షన్‌లో ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఘనంగా ప్రారంభించారు, ఈకార్యక్రమంలో మొదటగా భరత నాట్యం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తదనంతరం ర్యాంప్ వాక్ నిర్వహించారు, ఈర్యాంప్ వాక్ లో వరంగల్ పట్టణంలో ఉన్న అనేకమంది చిన్నారులు తమ తమ స్టైల్లో ర్యాంప్ వాక్ చేసి తమ ప్రతిభను చూపించారు. తరువాత వరంగల్ యువత తమ తమ స్టైల్లో వినూత్నంగా ర్యాంప్ వాక్ చేసి ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అనూష, డాక్టర్ శృతిలు ముఖ్య అతిథులుగా హాజరై జడ్జిమెంటు నిర్వహించారు. సి.ఎం.ఆర్. ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించిన ఈ ఫ్యాషన్ ర్యాంప్ వాక్ నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, వరంగల్ ఫ్యాషన్ ప్రియులు తమ ప్రతిభను చూపించుకోవటానికి ఇది ప్రత్యేక వేదికగా నిలిచిందనడంలో సందేహం లేదు, యువత తమ తమ స్టైల్లో ర్యాంప్ వాక్ చేసి తమ ప్రతిభను చూపించి మిస్టర్ సి.ఎం.ఆర్, మిస్ సి.ఎం.ఆర్, సి.ఎం.ఆర్ ప్రిన్స్, సి.ఎం.ఆర్ ప్రిన్సెస్ టైటిల్స్ గెలుచుకున్నారు.ఈ ఫ్యాషన్ షోలో గెలుపొందిన విజేతలకు సి.ఎం.ఆర్. వారు మొదటి బహుమతి రూ.20,000 రెండవ బహుమతి రూ.10,000, మూడవ బహుమతి రూ.6,000 ఇవ్వటం జరిగినది. ర్యాంప్ వాక్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ఆవరణలో ఆశా వర్కర్ల నిరసన దీక్షకు ఆయన మద్దతు పలికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా విపత్కర కాలంలో ఆశావర్కర్ల సేవలు మరువలేని గుర్తుచేసారు, నిత్యం ప్రజల బాగుకై పాటుపడే ఆశా వర్కర్లని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి రూ.18 వేల వేతనం అందించి వారి డిమాండ్ లని నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.చిత్తశుద్ధి లేని ఈ రాష్ట్ర ప్రభుత్వంపై కొండేటి శ్రీధర్ ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ వార్డ్ మెంబర్ తాళ్ల రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, కందుకూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

శిలా ఫలకాలతో ఓట్లు దండుకోవడం కాదు..

- అభివృద్ధి పనులకు నిధులు ఎక్కడివి
- ఎమ్మెల్యే ఆరూరికి సవాల్ విసిరిన కొండేటి

నవతెలంగాణ-హసన్‌పర్తి

నియోజకవర్గ పరిధిలో శిలా ఫలకాలను నిర్మించి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవడం కాదని శిలా ఫలకంలో పనికి మంజూరి చేసిన నిధులు ఏవని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ సవాల్ విసిరారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో జరగని అభివద్ధిపై మండిపడ్డారు, ప్రస్తుతం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న శిలాఫలకాలకు ఏ నిధులని ఎమ్మెల్యే ఆరూరిని ప్రశ్నించారు, గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా చేయని అభివృద్ధి పనులు ఎన్నికలు సమీపిస్తుండగానే గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. దళితులకు హామీ ఇచ్చిన నీ దళిత బంధు ఏమైంది ఎవరి బంధువైందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గం శంకుస్థాపనలు చేస్తున్న నీ అభివద్ధి పనులకి శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఏఏ నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నావో ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాస్వామ్యంలో నీ ఓటమి తప్పదని ఎమ్మెల్యే ఆరూరిపై కొండేటి సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారపెల్లి రాంచంద్రా రెడ్డి, వరంగల్ పార్లమెంటు కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్, మాజీ వార్డు మెంబర్ తాళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి మట్టేడ సుమన్, నాయకులు కందుకూరి శ్రీకాంత్, కొయ్యడ రాజు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ ఎంపీపీ, జడ్పీటీసీలకు అవమానం

నవతెలంగాణ-ఆత్మకూర్

డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా వస్తున్న సభలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అధికార పార్టీకి చెందిన ఎంపీపీ, జడ్పీటీసీల ఫోటోలు లేకుండానే ఏర్పాటు చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో డబల్ బెడ్‌రూంల గృహప్రవేశాల అనంతరం ఏర్పాటు చేసిన సభలో వేదికపై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజుగౌడ్ ఫోటోలు లేకపోవడంతో సర్పంచ్ వీరం శ్రీలత రామకృష్ణారెడ్డితో అధికార సభలో పదవులు లేని నాయకుల ఫోటోలు పెట్టి మండల ప్రజా ప్రతినిధుల ఫోటోలు పెట్టకుండా అవమానిస్తారా అంటూ బీరం రామకృష్ణారెడ్డితో వాగ్వాదానికి దిగారు. దీంతో సభకు వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఇంత అవమానిస్తారా అంటూ చర్చించుకుంటున్నారు.

ముదిరాజ్‌ల సత్తా బీఆర్ఎస్ కు చూపిస్తాం

మత్స్య శాఖ చైర్మన్ బయ్యు తిరుపతి

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు ఒక్క సీట్ ఇవ్వని బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడమే ముదిరాజుల లక్ష్యంగా పెట్టుకున్నామని మత్స్య శాఖ చైర్మన్ బయ్యు తిరుపతి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం నుంచి హైదరాబాదులో జరిగే ముదిరాజుల ఆత్మగౌరవ సభకు మూడు బస్సుల్లో ముదిరాజులు తరలి వెళ్లే ర్యాలీని మత్స్యశాఖ చైర్మన్ బయ్యు తిరుపతి ప్రారంభించారు. రాబోయే ఎన్నికల్లో ముదిరాజు కులస్తులను గౌరవించే పార్టీలకే మా ఓట్లు వేస్తామన్నారు. ఒక్క సీటు ఇవ్వకుండా అవమానించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్రస్ గల్లంతు చేయడమే ప్రతి ఒక ముదిరాజ్ లక్ష్యంగా పెట్టుకొని పని చేయాలన్నారు. ఈ ర్యాలీలో ఎంపీటీసీ భయ్యు రామరాజు, మత్స్యశాఖ సొసైటీ వైస్‌చైర్మన్ కుక్కల రఘు, బాషాబోయిన సాగర్, ముదిరాజ్ సంఘం నాయకులు జంగా రవి, పాండవుల శ్రీనివాస్, గుండెబోయిన శ్యామ్, గుండెబోయిన భిక్షపతి, పాండవుల వరదయ్య పాండవుల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారం మున్సిపల్ వార్డు అఫీస్ గ్రామ పంచాయితీ కోమటిపల్లీ లో ఈరోజు మహిళ సోదరిమనులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన జక్కుల రజిత వెంకటేశ్వర్లు యాదవ్ 55వ డివిజన్ కార్పొరేటర్ ఈ యొక్క కార్యక్రమంలో రైతు బందు జిల్లా సభ్యులు సంఘాల విక్టరీబాబు ఎర్రగట్టుగుట్ట దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్ - డివిజన్ అధ్యక్షులు అటికం రవిందర్ గౌడ్ - గ్రామ పార్టీ అధ్యక్షులు రాయికంటి సురేష్ కోమటి పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నమిండ్ల రవి డివిజన్ మహిళ అధ్యక్షురలు గడ్డం భాగ్యలక్ష్మి డివిజన్ ప్రధాన కార్యదర్శి నయకపు శ్రీనివాస్ - సంఘాల సరోజన సుజాత సునీత పోగులా రమేష్యుత్ నాయకులు గుంజ సాయి నమిండ్ల అరుణ్ -గజాల గోవర్ధన్ - నమిండ్ల రవీందర్ -బూర రామా కష్ణ పార్టీ కార్యకర్తలు మహిళలు ఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం


నవతెలంగాణ-హసన్‌పర్తి



పదోన్నతి పొందిప ఉపాధ్యాయుడు ఎస్.రాజుకు ఎస్ఎస్‌సీ 1991-92 బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రుల ఆదివారం హసన్‌పర్తిలో సన్మానం చేశారు. హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకొని ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎల్లాపూర్‌కు చెందిన ఎస్.రాజు హెచ్‌ఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా 1991-92 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రులు శాలువాతో సన్మానించి అభినందించారు. తమతో పాటు చదువుకున్న స్నేహితుడు ఓ పాఠశాలను నిర్వహించే శక్తిగా ఎదగడం పట్ల తోటి మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. రాజు తన ఉద్యోగ సమయంలో ఎంతో మంది విద్యా ర్థులను సమాజ శక్తులుగా తయారు చేసి సమాజంలో ఆదర్శవంతమైన ఉపాధ్యాయుడుగా రాణించాలని తోటి మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు వ్యాయామ ఉపాధ్యాయుడు శీలం పార్థసారథి, కాంట్రాక్టర్ బొక్క కుమార్, మెడికల్ షాప్ నిర్వాహకుడు గౌరీశెట్టి శ్రీనివాస్, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి డి.రాజు, వ్యాపారస్తులు మెరుగు రవీందర్, గంట రామకష్ణ, మడ్డి శ్రీనివాస్, మురళి, మల్లయ్య పాపిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రఘు, మాటేటి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వృక్షాలనే కాదు వృత్తిని కాపాడుకుందాం

నవతెలంగాణ- హనుమకొండ



వృక్షాలనే కాదు మన జీవనాధారమైన గీత వృత్తిని కూడా కాపాడుకుందామని, గీత వృత్తికి జీవం పోసి, గీతన్నకు బాసటగా నిలుద్దాం అని బుర్ర హన్సిక గౌడ్ జన్మదిన సందర్భంగా కాజీపేట హనుమకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడి గ్రామ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో 10 తాటి మొక్కలు నాటడం జరిగింది. ఇవి భవిష్యత్తులో ఒక గీతా కార్మిక కుటుంబానికి ఉపయోగపడతాయని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గీతా కార్మికులు గౌడ బంధువులు వారి వారి పుట్టినరోజు, వివాహ మహోత్సవం, పెద్దల జ్ఞాపకార్థం తదితర రోజులను పురస్కరించుకొని ప్రతి గౌడ బిడ్డ గీతా కార్మికుల ఉపయోగపడేలా పది తాటి, ఈత జీలుగు మొక్కలను ఏదైనా ఎంచుకొని నాటాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గౌడ బిడ్డలు, గీతా కార్మికులు వారి వారి శక్తిని బట్టి పది మొక్కలకు పైన నాటి వాటిని సంరక్షించాలని, గౌడ ఉన్నత వర్గాలు అయితే గ్రామాలను దత్తత తీసుకొని వృత్తి సంరక్షణ చేపట్టి గీతా కార్మికులకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని చూసేదానికంటే మనకు మనం సంస్కరణ దిశగా ప్రతి గౌడ బిడ్డ అడుగు వేయాలని తెలియజేస్తూ, దీన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా గౌడ బిడ్డలు జీవితంలో ఒక్కరోజు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
సోమవారం అక్టోబర్ 09, 2023 www.navatelangana.com

మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-బయ్యారం



గత 14 రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ సందర్శించి, మధ్యాహ్నం భోజన కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడారు. కార్మికుల శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని, గత రెండు సంవత్సరాల నుండి ఉన్న పెండింగ్ బిల్లులను, అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 2000 రూపాయలను నేటికి అమలు చేయలేదని, కనీస వేతనం 26000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, గ్రామపంచాయతీ అధ్యక్షులు ఎస్.కె యాకూబ్, యశోద, సలీం, పద్మ, సరోజ, బాలమ్మ, బుల్లి తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంధు చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గూడూరు



గుడూరు టౌన్‌లో బీసీ బంధు చెక్కు పంపిణీని స్థానిక ఎంపీటీసీ నూకల రాధిక సురేందర్ చేతుల మీదుగా తంగళ్ళపల్లి సురేష్‌కు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, సీనియర్ నాయకులు వల్లెపు శ్రీనివాస్, గూడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, టౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు ఎలమందల సారంగం, రైతు కో-ఆర్డినేటర్ నూకల శ్రీనివాస్ యాదవ్, టౌన్ ఉపాధ్యక్షులు మండల కుమార్ తదదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలిని బలోపేతం చేయాలి

- జిల్లా కార్యదర్శి నక్క సైదులు

నవతెలంగాణ-మరిపెడ



కళ కళ కోసం కాదు.. కల ప్రజల కోసమని ప్రజల కోసం ఏర్పడిన ప్రజానాట్య మండలిని బలోపేతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సైదులు పిలుపు నిచ్చారు. ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజానాట్య మండలి మండల మహాసభ మాజీ సర్పంచ్ పత్తేపురపు అర్జయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సైదులు మాట్లాడుతూ 1943లో ప్రజానాట్యమండలి ఏర్పడిందని సర్దార్ అస్మి, సుద్దాల హనుమంతు, నలగొండ అంజన్న మహనీయుల త్యాగాలతో ఏర్పడిన కళా రంగం ప్రజానాట్యమండలన్నారు. పాలక ప్రభుత్వాల విధానాలతో సంక్షేమ పథకాలు పేదలకు అందని ద్రాక్షల ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు విధానాలతో ప్రజలను మభ్యపెడుతూ పాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండ కట్టడానికి ప్రజానాట్యమండలి నడుము బిగించాలన్నారు. మతోన్మాద, రాజకీయ దోపిడీ, అంటరానితనం అసమానతుల పై సామాజిక న్యాయం సాధనకై సాగే కళారూపాల కోసం గ్రామీణకళాకారులు, అభ్యుదయ కళాకారులు, సామాజిక సాహిత్యం కలిగిన కవులు రచయితలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్, కెవిపిఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజానాట్యమండలి మరిపెడ మండల నూతన కమిటీనీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మరిపెడ పట్టణానికి చెందిన పి.అర్జయ్య మండల అధ్యక్షులుగా, అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన జినక రామ్మూర్తి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మరో 10 మందితో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

సమ్మె కాలం పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి

నవతెలంగాణ-మరిపెడ




అంగన్వాడి టీచర్లు అండ్ హెల్పర్లు 24 రోజులు సమ్మె చేసి పోరాడి సాధించుకున్న హామీలను ప్రభుత్వం అమలు చేయాలని అట్లాగే సమ్మె కాలం పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో అంగన్వాడీల సమ్మె విజయవంతమైన తర్వాత మొదటిసారిగా మరిపెడ వచ్చిన జయలక్ష్మిని అంగన్వాడిలు ఘనంగా సన్మానించారు. అనంతరం వారిని ఉద్దేశించి జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమ్మెను విజయవంతం చేస్తూ పోరాటంలో మహబూబాబాద్ జిల్లా అగ్రభాగాన నిలిచిందన్నారు. అందులో ముఖ్యంగా మరిపెడ ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు పోరాటపటిమను చూసినందుకు వారినిఆమే అభినందించారు. సమ్మె కాలం వేతనం వచ్చే నెల జీతంతో కలిపి చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రిత్వ శాఖ ఇచ్చిన హామీలను జీవోలు విడుదల చేయకుండా 65 సంవత్సరాలు నిండిన వారి వివరాలను సేకరించి వారిని తొలగించాలని చర్యలు చేపట్టడం సరైంది కాదని, దీనిని సహించేది లేదని జయలక్ష్మి విమర్శించారు. ఇలాంటి చర్యలే చేపడితే అవసరమైతే కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, మండల మండల అధ్యక్షురాలు కుమ్మరికుంట్ల జ్యోతి, నాయకురాలు సిహెచ్ రాములక్క, రమాదేవి, పుష్ప, నీలాబాయి,లక్ష్మికళ,స్వర్ణ, రమ, మంజుల, మంగమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ రుణాలు వెంటనే విడుదల చేయాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి డి.రామ్మూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్రంలో ఎస్సీ కుటుంబాలకు 2018-19లో మంజూరైన ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ రుణాలను తక్షణ విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి డి.రామ్మూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం మానుకోట పత్తిపాక కాలనీలో మహబూబాబాద్ కేవీపీఎస్ సీనియర్ నాయకులు అల్వాల ఆనంద్ కేవీపీఎస్ జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన డి.రామ్మూర్తి మాట్లాడుతూ ఎస్సీ కుటుంబాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని, పేదలు వేసుకున్న ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, నెహ్రూ సెంటర్ నుంచి మంగళ కాలనీ వరకు రోడ్డు నిర్మాణంలో ఇండ్లు కూలిపోయిన పేదలకు ప్రభుత్వ నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్, ఏర్పుగొండ నరసింహారావు, బుజ్జ వెంకన్న, భీమరావు, నాతరి పరమేష్, విక్రమ్ పాల్గొన్నారు

సంక్షేమ పథకాలు ప్రజల్లో ప్రచారం చేయాలి

- డాక్టర్ సీతామహాలక్ష్మి

నవతెలంగాణ-మహబూబాబాద్

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రజల్లో ప్రచారం చేసి కాంగ్రెస్ బిజెపి కుటిల రాజకీయ ఎత్తుగడలను భగ్నం చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతా మహాలక్ష్మి పిలుపు నిచ్చారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలో 17వ వార్డులో కౌన్సిలర్ పుష్పలత రెడ్డి, బీఆర్ఎస్ యువజన నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోలింగ్ బూత్ లెవెల్ కమిటీ సమావేశంలో డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన నుండి నేటి వరకు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చేయాలని మహబూబాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని,ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించాలని, కార్యకర్తలందరూ ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గద్దె రవి, కార్యదర్శి గోగుల రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కొండ్రా ఎల్లయ్య, 17వ వార్డ్‌లోని పలు కాలనీల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇల్లందు బీఆర్ఎస్‌లో అసమ్మతి..!?

- హరిప్రియకు తప్ప ఎవరికి భీ ఫాం ఇచ్చినా గెలిపించుకుంటాం...
- లేదంటే మాదారి మేము చూసుకుంటాం... లేదా నోటా కైనా ఓటు వేస్తాం...
- ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంటకటేశ్వర్ రావు

నవతెలంగాణ-బయ్యారం



మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజక వర్గ అసమ్మతి నేతల సమావేశం ఆదివారం మండల కేంద్రంలోని విబిటి కళ్యాణ మండపంలో ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధుల సమావేశం సొసైటి చైర్మన్ మూల మధూకర్ రెడ్డి, మండల నాయకుడు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మల పాటి వెంకటేశ్వర్ రావు, నియోజక వర్గ అధికార ప్రతినిధి పి.కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న భానోత్ హరిప్రియ నాయక్‌కు బీఆర్ఎస్ తరపున టికెట్ ఇస్తే ఓడిపోతారని చెప్పి టికెట్ ఇవ్వొద్దని పార్టీ అధిష్టానం దృష్టికి గతంలోనే తీసుకెళ్లడం జరిగిందని, అయినప్పటికీ కొన్ని సమీకరణాల దృష్ట్యా అధినేత కేసీఆర్ టికెట్ ఇవ్వడం జరిగిందని, గతంలో మాదిరిగానే ప్రస్తుతం కూడా హరిప్రియ నాయక్‌కు టికెట్ ఇస్తామని అనౌన్స్ చేసినప్పటికీ ఇల్లందు నియోజకవర్గంలో వారి గెలుపు కష్టమవుతుందని భావించి వారు చేసేటువంటి ఒంటెద్దు పోకడల వల్ల పార్టీ బలహీన పడుతుందని హరిప్రియ నాయక్ భర్త హరి సింగ్ చేసినటువంటి కుటిల రాజకీయాలు, అదే విధంగా నాయకులను కూడా ఇద్దరిని కలిసి ఉంచే పరిస్థితి లేకుండా ఒకరికొకరు వివాదాలు తలెత్తే విధంగా ప్రయత్నం చేస్తూ నాయకత్వాన్ని బలహీనపరిచి పార్టీని నమ్ముకున్నటువంటి వారందరినీ కూడా దూరం చేసేటువంటి పరిస్థితికి దిగజారడం వల్ల వారు చేసేటువంటి అనేక పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు అది భూకబ్జాలే కావచ్చు, ప్రభుత్వం ద్వారా వచ్చినటువంటి పథకాలను అమ్ముకోవడమే కావచ్చు వివిధ మండలాల్లో వచ్చినటువంటి డిఎంఎఫ్ నిధులను కూడా తను సొంతంగా ఒక వ్యక్తిని ఏర్పాటు చేసుకొని తానే పనులు చేయించుకున్నాడని పేర్కొన్నారు. అదే విధంగా బయ్యారం మండలానికి వచ్చినటువంటి చెక్ డాంలను కూడా ఇక్కడున్నటు వంటి కార్యకర్తలను ఎవరిని గుర్తించకుండా ఇతర మండలాలకు చెందినటువంటి వ్యక్తికి కాంట్రాక్టులు కట్టబెట్టి వారి దగ్గర తీసుకున్నటువంటి పర్సంటేజీలు ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు చేస్తూ పార్టీ నాయకులను, క్యాడర్‌ను, సర్పంచ్‌లను, ఎంపీటీసీలను ఏ ఒక్కరిని కూడా చేరదీసే అటువంటి పరిస్థితులు లేనటువంటి పార్టీలో గ్రామస్థాయి నుండి మొదలై నియోజకవర్గ స్థాయి వరకు అసమ్మతిగలం ఎక్కువై వారికి గతంలోనే అధిష్టానానికి తెలియపరచడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ కూడా వారి యొక్క విధానం మార్చుకోకపోవడం ప్రస్తుతం కూడా వారు ఒంటెద్దుపోకడలు గృహలక్ష్మిలో, బీసీ బంధు, దళిత బంధు స్కీంలో పూర్తిస్థాయిగా పేదలకు ఇవ్వకుండానే గ్రామాల్లో ఉన్నటువంటి ఆర్థికంగా ఉన్నటువంటి వాళ్లకు మాత్రమే ఇస్తూ నిరుపేదలు నిర్వీర్యం చేస్తున్నటువంటి వీరి యొక్క వైఖరికి వ్యతిరేకంగా మండల కేంద్రంలో గార్లలో అసమ్మతి వాదులంతా తమ నిరసనను వ్యక్తపరుస్తూ బీఫామ్ ఇవ్వొద్దని అధిష్టానానికి తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ చైర్మన్ డీవి, జిల్లా నాయకులు పులిగల్లా మాధవరావు, ఇల్లందు ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, బయ్యారం ఎంపీపీ చేపూరి మౌనిక, టేకులపల్లి ఎంపీపీ పద్మమలుసుర్, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, ఉద్యమకారులు సీనియర్ నాయకులు దేవి లాల్, నియోజకవర్గ నాయకులు పీవీ కష్టారావు, నియోజకవర్గ నాయకులు ఎలమద్ది రవి, బయ్యారం ఎంపీటీసీ తిరుమల శైలజ రెడ్డి, ఇర్సులాపురం ఎంపీటీసీ ఏనుగుల అన్నపూర్ణ రాకేష్, బయ్యారం సర్పంచ్ దసరి కోటమ్మ, కంబాలపల్లి సర్పంచ్ లక్ష్మణరావు, ఉప్పలపాడు సర్పంచ్, నర్సతండ సర్పంచ్ రాజు, బయ్యారం ఉపసర్పంచ్ కవిత, బాలాజీపేట ఉపసర్పంచ్ తంగళ్ళపల్లి వీరభద్రం, సొసైటీ డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణి, కసనబాయిన శ్రీను, తెల్లం బిక్షం, యల్లావుల మల్లయ్య, సూరం సుధాకర్ రెడ్డి, వివిధ గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు 300 మంది పాల్గొన్నారు.

పరిపాలన సౌలభ్యం కోసమే జీపీల నిర్మాణం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



గ్రామాల్లో పరిపాలన సౌలభ్యం కోసమే గ్రామ పంచాయతీల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఒక్క వెంకటాపుర్‌ను 21 కోట్ల రూపాయలతో మండలంలో ఈ గ్రామాన్ని ఒక ప్రత్యేక కూడలిగా అభివృద్ధి పరిచేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. వెంకటాపూర్ చుట్టు గ్రామాలను కలుపుతూ అన్ని రోడ్లను డబల్ రోడ్లుగా మార్చామని, తారు రోడ్లు వేసామని గ్రామంలో అంతర్గతంగా సిసి రోడ్లు మురుగునీటి కాలువలు నిర్మించామని మంత్రి వివరించారు. ఒకప్పుడు గ్రామంలో రోడ్లు మంచినీరు కూడా సరిగా లేని దుస్థితి నుంచి ఇవాళ అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించుకున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో అనేకమంది ముఖ్యమంత్రులు వచ్చినప్పటికీ సీఎం కేసీఆర్ లాగా పని చేసే సీఎంని తాను తన 40 ఏళ్ళ రాజకీయ చరిత్రలో ఇప్పటివరకు చూడలేదని మంత్రి చెప్పారు. మరోసారి సీఎం కెసిఆర్‌ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శీలం లింగన్న గౌడ్, ఎంపీటీసీ సుజాత, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ హరి ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎంపీఓ గౌస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొలగాని శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హామీని నెరవేర్చకుంటే ప్రభుత్వానికి పతనం తప్పదు

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు, పట్టాలు అందించాలని పేదలు చేపట్టిన దీక్షలు ఆదివారం రెండవ రోజుకు చేరాయి. రెండవ రోజు రిలే నిరాహార దీక్షను ప్రారంభించి సుర్ణపు సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తానని 120 గజాల స్థలం ఇస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలైంది అని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 30 లక్షల మంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నప్పటికీ రెండు లక్షల మందికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి చేతులు కెసిఆర్ ప్రభుత్వం దులుపుకున్నదని, పూటకో మాట చెప్పుకుంటూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. 120 గజాల ఇండ్ల స్థలాల హామీ కోసం ఎదురుచూసి చూసి అది అందనీ ద్రాక్ష లాగా మారిందని దుయ్య బట్టారు. అందుకే పేదలు సీపీఎం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో 255 బై వన్ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైన దానిని వెలికి తీసి ఈ భూములను భూకబ్జా కోర్ల నుండి కాపాడి సీపీఎం పేదలకు గుడిసెలు వేయిస్తే ఈ భూమిని భూ అక్రమణ దళారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాళ్లు అమ్మకానికి పెట్టి అమ్ముకుంటుంటే అధికారులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అడ్డు పడేది పోయి గుడిసెలు వేసుకున్న నిరుపేద మహిళల మీద క్రిమినల్ కేసులను పెట్టి పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసలకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 232 మంది మీద కేసులు పెట్టారని, 12 సార్లు గుడిసెలను కూలగొట్టారని దీనిని చూస్తే దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు కళ్ళు తెరిచి పేదలకు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భాను సీతారాం నాయక్, చీపిరి యాకయ్య, తోట శ్రీనివాస్, ఉమారాణి, విజయలక్ష్మి, ఎడమైన శ్రీనివాస్, గోపి, సునీత, నల్ల మాస బేబీ పాల్గొన్నారు.


బైకు అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కురవి

బైక్ అదుపుతప్పి ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం అర్ధరాత్రి మండలంలోని కంచర్ల గుడెం గ్రామా శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా దుబ్బగూడం గ్రామానికి చెందిన కోటేశ్వర నాయక్ మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో కంచర్లగూడెం శివారులో బైక్ అదుపు తప్పి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాల పాలు కాగా అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు తెలిపారు. స్థానికులు 108కు సమచారం అందించడంతో అంబులెన్స్ సిబ్బంది రవి, వీరన్నలు జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం ఏలాంటి ప్రాణాపాయం లేదని, అంబులెన్స్ సిబ్బందిని గ్రామస్తులకు, బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి వలసలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండలం ధన్నసారి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబర్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ధన్నసరి గ్రామం నుండి చెరువు ముందు తండా వరకు మూడు కోట్ల నిధులతో రోడ్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన వారిని కంటికి రెప్పలా కాపడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, ఎంపీపీ వోలం చంద్ర మోహన్, జెడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ నీలం సుహాసిని దుర్గేశ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు మాధరపు సత్యనారాయణ రావు, మండల పార్టీ అధ్యక్షులు నజీర్ మహమ్మద్, ప్రధాన కార్యదర్శి కమటము శ్రీనివాస్, స్థానిక గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు న్యాయం చేయాలి

- ఎమ్మెల్యేకు హరిప్రియకు వినతి

నవతెలంగాణ-బయ్యారం

మండల మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు తగు న్యాయం చేయాలని ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియకు ఉద్యమకారులు వినతి పత్రం అందజేశారు. మండల మలిదశ తెలంగాణ ఉద్యమ కారుల చేతుల మీదుగా ఇల్లందు పట్టణంలో నిర్మిస్తున్న తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ భానోత్ హరిసింగ్ నాయక్, దిండిగాల రాజేందర్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనలో మండల ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని, ఉద్యమంలో భాగంగా ఎన్నో కేసులు బనాయించి, సంవత్సరాల తరబడి జైలు జీవితం గడిపామని, ప్రభుత్వం కేసులు పెట్టి చిత్రహింసలు పెట్టినా బెదరలేదని కేసీఆర్ పిలుపు మేరకు, ఆనాడు చేపూరి రవి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపి ఉద్యమించిన ఘనత మండల ఉద్యమ కారులదేనని వారన్నారు. ఇంతటి ఉద్యమ చరిత్ర కలిగిన బయ్యారం మండల ఉద్యమ కారులను గుర్తించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిని శీను, తోట శ్రీను, అల్లం వెంక న్న, అడిదల వీరభద్రం, వేల్పుల యాలద్రి, గుండగాని రామనాథం, వట్టం కన్నయ్య, అల్లం సదానందం, మీసాల వెంకటయ్య, జగ్రిపోతుల శ్రీను, బోల్ల నరేందర్, ప్రవీణ్, ఉప్పల రవి, కాసం ఉప్పల్ రెడ్డి, గుగులోత్ శ్రీను తది తరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ బ్రోకర్ మాటలు నమ్మొద్దు!

- డబ్బు సంచులతో వచ్చి ఉపన్యాసాలు దంచిపోతారు
- వాళ్లు పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో చేయని పనులన్నీ తెలంగాణలో చేస్తానంటే నమ్మాలా..?
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ బ్రోకర్ మాటలను నమ్మొద్దని, వాళ్ల డబ్బు సంచులతో వచ్చి ఉపన్యాసాలు దంచిపోతారని, ప్రజలకు మొండి చేయి చూపిస్తారని, ఎప్పటికైనా తెలంగాణకు సీఎం కేసీఆర్ పరిపాలనే శ్రీరామరక్ష అని, సార్‌ను నమ్ముకుంటే మనం చల్లంగా ఉంటామని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మరోసారి సీఎం కేసీఆర్‌కు అవకాశం కల్పించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలో ప్రముఖ రియాల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగా ఆయన ఆదివారం తొర్రూరులో భారీగా నిర్వహించిన యాదవ సింహ గర్జన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ దేశాన్ని ఏకధాటిగా 40 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ వాళ్లు ఇవ్వాళ సీఎం కేసీఆర్ అందిస్తున్న దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, కెసిఆర్ కిట్లు వంటి పథకాలను అమలు చేశారా..? వాళ్ల పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలను అమలు చేస్తున్నారా..? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు. జనాలకి ఇచ్చేది లేదన్నారు. అలాంటి వాళ్ళను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లేనని చెప్పారు. బీఆర్ఎస్‌లో చేరిన బొమ్మన బోయిన రాజేందర్‌కు త్వరలోనే తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా చూసే బాధ్యత నాదని మంత్రి ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. తొర్రూర్‌లోని అయ్యప్ప గుడికి బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ అందించిన 15 లక్షల రూపాయల చెక్కులు మంత్రి తన చేతుల మీదుగా సంబంధిత దేవాలయ ట్రస్టుకు అందజేశారు. అలాగే మంత్రి సైతం ఆ గుడికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గంగమ్మ గుడి దేవాలయ నిర్మాణానికి మంత్రి మరో 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతకుముందు తొర్రూరు పట్టణంలోని పాల కేంద్రం నుండి ఆర్ అండ్ బి అతిథి గృహం మీదుగా ఎల్‌వైఆర్ గార్డెన్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించగా యాదవులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,యాదవ సంఘాల ప్రముఖులు,మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇప్పటివరకు దళితులను ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమే...

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో 33 మంది ఎస్సీ లబ్ధిదారులకు 75 గజాల స్థలాల పట్టాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ 75 ఏళ్ల భారత స్వాతంత్రంలో దళితులను అన్ని రకాల ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు, దళితులు తదితరులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-కురవి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నేడు చలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం సమీపంలో మధ్యాహ్న భోజనం కార్మికుల నిరవధిక సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెను ఉద్దేశించి మల్లయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించిన నాటి నుండి కార్మికులకు ఏరియల్, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, మధ్యాహ్నం భోజనం నిర్వాహణకు స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. కోడి గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించి గ్యాస్‌ను సబ్సిడీ ద్వారా అందించాలని, కనీస వేతనాలు రూ. 26,000 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పగిడి లక్ష్మి,బుడమ రాధిక, ఎల్లుట్ల సువర్ణ, బాధ గోపమ్మ, వడ్లకొండ జయమ్మ, మెరుసు జయమ్మ, గొల్లమూడి వనజ, గుడిబోయినతార, హనుమంతుల రమణ, కోల రమణ, కౌసల్య, బుక్య మూతి, తదితరులు పాల్గొన్నారు.



40 లక్షలతో మత్తడి నిర్మాణానికి ప్రతిపాదనలు

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

'నవతెలంగాణ' వార్తకు స్పందన

నవతెలంగాణ-పాలకుర్తి

మత్తడి నిర్మాణానికి 40 లక్షలతో ప్రతిపాదనలు పంపించామని, రైతుల సంక్షేమం కోసం మత్తడి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. **'మరమ్మత్తులకు నోచుకోని మత్తడి'** అనే శీర్షికన ఈనెల 4న **'నవతెలంగాణ'**లో ప్రచురితమైన కథనాన్ని స్పందించిన మంత్రి ఎర్రబెల్లి మత్తడి నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతామని తెలిపారు. మండలంలోని తొర్రూరు ఊర చెరువు మత్తడి తెగిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లడం వాస్తవమేనని, మత్తడి నిర్మాణ పనులపై ఇరిగేషన్ శాఖ నిర్మాణ పనులను చేపడుతుందని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు.

యశ్వంతపూర్‌లో గడపగడపకు కాంగ్రెస్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మండలం యశ్వంతపూర్‌లో ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించి కరపత్రాల ద్వారా ఆరు సూత్రాల గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి కిష్టయ్య నేతృత్వంలో కాంగ్రెస్ పథకాలను గృహలక్ష్మి, గృహ జ్యోతి, భరోసా, యువ వికాసం, చేయూత వంటి పథకాలను డోర్ టు డోర్ స్టిక్కర్స్ అంటించి అవగాహన కల్పిస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే హిందిర, పట్టణాధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, బడికె కృష్ణస్వామి, రంగు రవి, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాస్విక్ ఫౌండేషన్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు



నవతెలంగాణ-బచ్చన్నపేట

వాస్విక్ ఫౌండేషన్ సేవ సంస్థ గత నాలుగు సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలను గుర్తించి ముఖ్యంగా కరోనా కష్ట కాలంలో చేసిన సాహసోపేత సేవాకార్యక్రమాలు గుర్తించి ప్రపంచస్థాయి గుర్తింపు కలిగిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారిచే సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డ్, సర్టిఫికెట్ యూకే పార్లమెంట్ అధికారుల చేతుల మీదుగా ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ పురస్కారాన్ని అందుకున్నారు. అనంతరం వాస్విక్ ఫౌండేషన్ సేవ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను సంస్థ ప్రతినిధులు కొనియాడారు. అనంతరం వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మన్ మాట్లాడుతూ ఈ పురస్కారం మా బాధ్యతని రెట్టింపు చేసిందని, ఇదే ఉత్సాహంతో సేవ కార్యక్రమాలను విస్తరింప చేస్తామని, గుర్తింపుకు సహకరించిన సంస్థ కార్యవర్గానికి, ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు ఉప్పలాంచీ హేమంత్, ఇలియజర్ తదితరులు పాల్గొన్నారు.

రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మిన్నలాపురం జలంధర్ నియామకం



నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మిన్నలాపురం జలంధర్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ సమితి జిల్లా స్థాయి సమావేశంలో నేషనల్ దోబీ రిజర్వేషన్ జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లంగుల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చే వరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామానికి చెందిన మిన్నలాపురం జలంధర్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎదునూరి నరేష్, ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, జాతీయ ఉపాధ్యక్షులు ఎదునూరి గట్టేశం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎదునూరి వీరన్న, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేందర్, ముఖ్య సలహాదారుడు రమేష్, సహాయ కార్యదర్శి మంతెన కిష్టన్న, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి శేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎదునూరి లక్ష్మి, సీనియర్ నాయకులు సంతోష్, దీకొండ శీను, ఉల్లెంగుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

13న సోమన్న ఆలయంలో బహిరంగ వేలం

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో అక్టోబర్ 13న శుక్రవారం ఉదయం 11గంటలకు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి (అభిషేకం, వాహన పూజ సామగ్రి మినహాయించి), తల నీలాలు పోగు చేసుకునే హక్కు కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ బి.లక్ష్మీ ప్రసన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు 9నుండి అక్టోబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు రూ.1000 చెల్లించి షెడ్యూల్ పొందాలని కోరారు.

నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 9న రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 9న సోమవారం ప్రజలెవరు తమ ఫిర్యాదులు అందజేసేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ కోరారు.

అధికార పార్టీ అక్రమాలను ఎండగట్టాలి

- కాంగ్రెస్ సోషల్ మీడియా సమీక్ష సమావేశంలో నేతలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి అధికార పార్టీ అక్రమాలను ఎండగట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను కోరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోషల్ మీడియా జనగామ నియోజకవర్గ కన్వీనర్ పిట్టల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన సోషల్ మీడియా సమీక్ష సమావేశంలో ఆ పార్టీ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జిల్లా నాయకులు జిల్లెల సిద్ధారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో గత ఐదేళ్లలో అనుకున్నంత అభివృద్ధి చెందలేదని, అధికార పార్టీ నాయకులకు ఎవరూ భయపడద్దని, ధైర్యంగా పోరాడాలని, ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, పార్టీ మేనిఫెస్టోను, 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీఆర్ఎస్ మోసాలను ప్రజలకు వివరించేందుకు గ్రామ, మండల స్థాయి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ సోషల్ మీడియాలు నాంపల్లి అశోక్ గని గౌడ్, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర కర్ణాకర్, నర్మెట సోషల్ మీడియా కన్వీన బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులను మళ్లిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

కేంద్ర ప్రభుత్వ నిధులను మళ్లీస్తూ పథకాలకు పేరు మార్పు చేసి బీఆర్ఎస్ ప్రభుత్వమే ఇస్తున్నారని చెప్పుకోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివా రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.త్వరలోనే బిజెపి ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో మంజూరు చేసిన నిధులను ప్రతి ఇంటికి తెలిసే విధంగా లెక్కలతో కూడిన పుస్తకాలను అందజేస్తామన్నారు. పాలకుర్తిలో బిజెపి జెండా ఎగురవేయడం కాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, పెద్దగౌని రాజు, కారుపోతుల అశోక్, సంగి రాజు, భాస్కర్, గొడిశాల రంజిత్, ప్రవీణ్, శివ అజయ్, శంకర్ పాల్గొన్నారు.

పాఠశాల సంపులో నాగుపాము కలకలం

నవతెలంగాణ-డెస్క్

ప్రభుత్వ పాఠశాలలో నాగుపాము కలకలం రేపిన ఘటన మండలంలోని కుమ్మరికుంట్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం చోటు చేసుకుంది. దాదాపు ఆ పాఠశాలలో 120 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ప్రమాదం తప్పింది. పాఠశాల ఆవరణలోని నీటి సంపులో పెద్ద నాగుపాము పక్కనే ఉన్న వ్యవసాయ రైతుకి కనిపించింది. ఈ క్రమంలో **'నవతెలంగాణ'** ప్రతినిధి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్నకి ఫోన్ సమాచారంతో చెప్పడంతో గత సంవత్సరం ఇదే సమయంలో అలాంటి నాగుపామే అందులో పడి చాలా రోజులు ఉండి చనిపోయిందన్నారు. పాఠశాలలో నాగుపాము సంపులో కనిపించడంతో గ్రామస్తులు పాఠశాల ఉంటే తమ పిల్లలకు ఏమవుతోందోనని భయాందోళనకు గురవుతున్నారు.



ఆరు నెలల్లో సంక్షేమ పథకాలు పూర్తి చేస్తా

- పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో
- రైతు సంక్షేమానికే సీఎం ప్రాధాన్యత
- నేడు తొర్రూరులో కేటీఆర్ బహిరంగ సభ
- మంత్రి దయాకర్ రావు





నవతెలంగాణ-పాలకుర్తి

6 నెలల్లో ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా చర్యలు చేపట్టి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని మండల కేంద్రంలో 16 కోట్లతో ఏర్పాటు చేస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు కొడకండ్లలో టెక్స్టైల్స్ పార్కు నిర్మాణానికి, తొర్రూరులో 250 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసే కార్యక్రమంలో భాగంగా తొర్రూర్లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మండలకేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల ఇన్చార్జిలు, ప్రజాప్రతినిధులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల్లో గృహలక్ష్మి పథకంతో పాటు దళిత బంధు, బీసీ బంధు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టోను తయారు చేశానని తెలిపారు. గ్రామాల్లో కార్యకర్తల కుటుంబాల్లో ఉన్నత చదువులు చదివిన ప్రతి ఒక్కరికి చిన్న గ్రామానికి 50 మంది, పెద్ద గ్రామానికి వందమంది చొప్పున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. మండలంలో రైతులు కోతులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కోతుల నుండి పంటలను కాపాడుకునేందుకు కోతులను పట్టే కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. అభివృద్ధి సంక్షేమాలపై గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తే ప్రతిఘటించాలని ప్రజలందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి చర్చపెట్టాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల ఏర్పాటు పట్ల కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేదన్నారు. పాలకుర్తిలో డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామాల్లో కార్యకర్తల మధ్య లుకలుకలు ఉన్న మాట వాస్తవమేనని, అసంతృప్తులను సీనియర్లను కలుపుకు పోవాలని సూచించారు. కార్యకర్తలు పట్టుదలతో సమన్వయంగా పనిచేయాలని సూచించడంతో మండల నాయకుల మధ్య సమన్వయం లేదని కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి ఎంపీపీ నల్ల నాగిరెడ్డితో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌లను కార్యకర్తలకు సమాధానం చెప్పాలని సూచించారు. పార్టీని కార్యకర్తలను కాపాడుకునేందుకు సమన్వయంతో పని చేస్తారా..? వేరే వారికి బాధ్యతలు అప్పగించాలా..? అని మంత్రి ఎర్రబెల్లి ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షుల్ని ప్రశ్నించారు. ఇద్దరిలో సమయం సమన్వయం కుదరకపోతే కష్టమేనని తేల్చి చెప్పారు. గ్రామ, మండల స్థాయిలో సమన్వయం చేసేందుకు నేనే స్వయంగా రంగంలోకి దిగుతానని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. నేడు తొర్రూర్‌లో జరిగే కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, టిఆర్ఎస్ మండల ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు, ముస్కు రాంబాబు, మాజీ జెడ్పిటిసి గుగులోతు వాసు నాయక్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మేడారపు సుధాకర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ రైతులకు ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని తొర్రూరులో కోటి 23 లక్షల వ్యయంతో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులకు కరెంటు సమస్య తీర్చేందుకే తొర్రూరులో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తొర్రూరు పరిసర ప్రాంతాల ప్రజలకు 20 కిలోమీటర్ల దూరం నుండి విద్యుత్ ఫీడర్ ఉండడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని లక్ష్యంతో నాలుగు గ్రామాల ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. గత పాలకులు రైతులను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హయాంలో రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. సీఎం కేసీఆర్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని తెలిపారు. తొర్రూరు గ్రామ అభివృద్ధికి 23 కోట్లు కేటాయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ వేణుమాధవ్, స్టేషన్ ఘన్పూర్ డిఈఈ హుస్సేన్ నాయక్, విజయ్ కుమార్, కన్స్ట్రక్షన్ ఏడిఈ వంశీ, ఏడిఈ సత్యనారాయణ, ఏఈలు రణధీర్, లక్ష్మీనారాయణ, సర్పంచు మల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్‌లతో పాటు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మద్దతు ధరలో రైతాంగానికి కేంద్రం మోసం

- ధరణి లోపాలను సవరించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి
- అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు, బోనస్ ఇవ్వాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగా రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రైతులు కష్టపడి పండించిన పంటలకు ఉత్పత్తి ఖర్చులు కంటే తక్కువగా మద్దతు ధరలు ప్రకటించి రైతాంగానికి మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలు మోసం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నాయని, ఈ ప్రభుత్వాలను గద్దె దించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగా రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో రెండవ రోజు శిక్షణ తరగతులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జంగా రెడ్డి మాట్లాడారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల్లో ఒక్కటంటే ఒక్క పంటకు కూడా సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రామాణికాల్లో ఇవ్వకపోవడం దుర్మార్గమని, ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారకాల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సాగు ఖర్చులు రైతన్నకు గుదిబండగా మారాయన్నారు.అకాలవర్షాలు, ఇతర ప్రకృతి విపత్తులు మోసుకొచ్చే నష్టాలు చెప్పనలవికావు. ఇ-క్రాప్ వంటి డిజిటల్ చిక్కుముడులతో పంటలకు అందాల్సిన బీమా సైతం అందకుండా రూ.కోట్లాది ప్రీమియం సొమ్ము కార్పొరేట్ గల్లాపెట్టెలు చేరుతోందే తప్ప అన్నదాతకు ఊరడింపు దక్కడం లేదు. కేంద్ర ప్రభుత్వ చర్యలు రైతులను ప్రత్యేకించి చిన్న, సన్నకారు రైతులను పచ్చి దగాకు గురిచేస్తున్నాయి. వరికి క్వింటాల్‌కు సి2 ప్లస్ 50% ఫార్ములా ప్రకారం రూ.2,866లు ప్రకటించాలని, కానీ ప్రభుత్వం మద్దతు ధర రూ.2,183 ప్రకటించిందని, దీనివల్ల రైతులకు రూ.683 నష్టమని, వేరుశెనగకు రూ. 8025 ప్రకటించాల్సి ఉందని, కానీ ప్రభుత్వం రూ.6,377 ప్రకటించిందని తెలిపారు. దీనివల్ల రైతులు రూ.1,648 నష్టపోతున్నారని, మొక్కజొన్నకి రూ. 2,695 ప్రకటించాల్సి ఉండగా, ప్రభుత్వం రూ. 2,090 ప్రకటించిందని, దీనివల్ల క్వింటాల్‌కు రూ.605 నష్టం జరుగుతుందని, పత్తికి రూ.12వేలు ప్రకటించాల్సి ఉందని, కానీ ప్రభుత్వం రూ.7020 ప్రకటించిందని, దీనివల్ల క్వింటాల్‌కు రూ.5 వేల రూపాయలు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కేసీఆర్ ప్రభుత్వం ధరణి లోపాలను సవరించి ఫీల్డ్ సర్వే ప్రకారం రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, కేరళ ప్రభుత్వం తరహా రైతులు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని, రైతు భీమా 70 సంవత్సరాలకు పెంచాలని, రైతులకు 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి రామవాత్ మీట్యా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య, బండకింది బాల్ నారాయణ మోకు భవాని, బచ్చు శ్రీలత, పనికరి రాజు, పొన్నాల రాజవ్వ నాయకులు గుండెబోయిన రాజు, సుధాకర్ రాములు రామచొక్కం, బొడ రాములు, కాస జగన్, వడ్లకొండ రాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి


- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-లింగాలగణపురం

సీపీఎం ఆధ్వర్యంలో 12, 13 తేదీలలో నిర్వహించే లింగాలఘణపురం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు కోరారు. మండల కేంద్రంలో సీపీఎం లింగాలగణపురం పార్టీ మండల కమిటీ సమావేశం ఆదివారం గోసంగి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాపర్తి రాజు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సీపీఎం పార్టీ సూత్రబద్ధమైన రాజకీయ వైఖరితో పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేపడుతుందన్నారు. పెరిగిన ధరలను నియంత్రించాలని సామాన్యులకు అందుబాటులో నిత్యవసర సరుకుల ధరలు ఉండేల చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లింగాలఘణపురం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఉద్యమాలు చేపట్టిందని, ప్రధానంగా గత 10 సంవత్సరాలుగా ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం ప్రభుత్వం ఇస్తుందేమో అని ఎదురు చూసి విసుగుచెందిన పేదలను సమీకరించి మండలంలోని నెల్లుట్ల-పటేల్గూడెం ప్రభుత్వ అసైన్డ్ భూమిలో వేలాది గుడిసెలు వేయించడం జరిగింది. కళ్లెం డబుల్బెడ్రూం ఇండ్లల్లో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని పోరాటం నడుపుతుంది. రియలెస్టేట్ దారులు మండలంలో రైతుల భూములు ఆక్రమించుకుంటే సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించి కళ్లెం గ్రామంలో రైతులకు తిరిగి ఇప్పించారు. దేవాదుల ప్రాజెక్ట్ కెనాల్ కాలువ క్రింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని పోరాడి నష్ట పరిహారం, జీడికల్ నుండి జనగామ వరకు డబుల్ రోడ్డు వేయాలని జీడికల్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర నిర్వహించి ధర్నా చేపట్టారు. కళ్లెం కో-ఆపరేటివ్ సొసైటీలో జరిగిన అవినీతి అక్రమాలపై సీపీఎం రైతుసంఘం ఆధ్వర్యంలో పోరాటం చేసి సుమారు 44 లక్షల అవినీతిని బయటం పెట్టడం జరిగింది. మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరురారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల బాధ్యులు తూటీ దేవదానం, మండల కమిటీ సభ్యులు రాపోలు సమ్మయ్య, మబ్బు ఉప్పలయ్య, చెన్నూరు ఉప్పలయ్య గైని భిక్షం గౌడ్, చింత ఎల్లయ్య, తాళ్ళపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలపై గడప గడపకు ప్రచారం : శివకుమార్



నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై గడపగడప ప్రచారం సాగుతోందని మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. ఆదివారం స్టేషన్ ఘనపూర్ ఇంఛార్జి సింగపూరం ఇందిరా ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ ఆధ్వర్యంలో నాగారం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామశాఖ అధ్యక్షుడు నగేష్, సర్పంచ్ బొట్ల భాస్కర్,రమేష్ గౌడ్ శ్రీశైలం లవకుమర్, నరేష్, విక్రమ్, రాజు, ఎలా మూర్తి, నాగరాజు, కుందారం ఎంపీటీసీ ఉపేందర్ రజిత, నీల మోహన్, రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు బస్వాగానీ అనిల్ గౌడ్,మండల యువజన అధ్యక్షుడు చిటకోరు సంపత్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళుతు కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లుట్లలో కాంగ్రెస్ నాయకులు గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్, నెల్లుట్ల క్లస్టర్ ఇంచార్జి దమెర నాగరాజు,కుందారం ఎంపీటీసీ రజిత ఉపేందర్,నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య, సంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివాస్ నీల మోహన్, రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు బస్వాగానీ అనిల్ గౌడ్, మండల యువజన అధ్యక్షుడు చిటకోరు సంపత్, ఎస్సి సెల్ మండలాధ్యక్షులు నర్సింగ రమేష్,కిసాన్ సెల్ అధ్యక్షులు కడ్డూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళుతు కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయమని, ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఉండాలని ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొయ్యడ రామలింగం, ఐటీసీ జయసూర్య, అంగడి అశోక్, మాటూరి రాజు, బత్తిని విద్యాసాగర్, మారబోయిన ఉప్పలయ్య, దామెర నవీన్, కొయడ కిరణ్, శివరాత్రి ఎల్లయ్య, మిద్దపల్లి పరుశరామ్, నర్సింగ్ కిరణ్, కడారి శ్రీను, సుమన్ తదితరులు పాల్గొన్నారు.




పోరాటాల ద్వారానే హక్కుల సాధన

- భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక సాయం పెంచాలి
- హమాలీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి
- భవన నిర్మాణ కార్మికుల గర్జన సభలో చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-జనగామ

కార్మికులు పోరాటాల ద్వారానే తమ హక్కులను సాధించుకోవాలని సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జనగామ క్రిస్టియన్ గ్రౌండ్‌లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మికుల గర్జన సభలో జిల్లా నలుమూల నుండి వచ్చిన వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు హాజరయ్యారు. ఈ గర్జన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇప్పుడు ఇస్తున్న సంక్షేమ పథకాల ఆర్థిక సహాయాన్ని పెంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో ఉన్న హమాలీ కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల చిన్నచూపులు చూడడమే కాకుండా కనీసం వాళ్ళ కుటుంబానికి సహాయపడే సంక్షేమ పథకాలను అందించడంలో పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు సాధించేంత వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. అనేక రకాల కార్మికుల తమ సమస్యలకు సాధన కోసం ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వం వాటిని అణచాలని ప్రయత్నిస్తుందన్నారు. కానీ వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం హమాలీ కార్మికులసమస్యల పరిష్కారం కోసం నేను వెంటనే ముఖ్యమంత్రికి లెటర్ రాసి సమస్యలు పరిష్కరించాలని కోరుతానని కార్మికులకు హామీఇచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు పెళ్లికోసం ఇచ్చే ముప్పై వేల రూపాయల బదులు కల్యాణ లక్ష్మి మాదిరిగా లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహజ మరణానికి ఇప్పుడు ఇస్తున్న లక్ష 30 వేల రూపాయల స్థానంలో 5 లక్షల రూపాయలకు పెంచాలని, ప్రమాద బీమాను ఆరు లక్షల రూపాయిల నుండి పది లక్షల రూపాయలకు పెంచాలని కోరారు. లేబర్ కార్డు రెన్యువల్‌ను ఐదు సంవత్సరాల నుండి 10సంవత్సరాలకుపెంచాలని, గీత నేత కార్మికులకు ఇస్తున్న మాదిరిగా 50 సంవత్సరాలు ఉండిన భవన నిర్మాణ కార్మికులకు హమాలీ కార్మికులకు వెంటనే పెన్షన్ ఇవ్వాలన్నారు.ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ వందేళ్ల దీర్ఘకాల పోరాట చరిత్ర కలిగిన ఏఐటియూసీ అన్ని రంగాల కార్మికులను సంఘటిత పరిచి పోరాటాల ద్వారా అనేక సమస్యలు పరిష్కరించామని తెలిపారు. ఇప్పుడు కూడా భవన నిర్మాణ కార్మికులు కోరుతూనే న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ముందుండి పోరాడుతుందని రాష్ట్ర పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చి ఈ సమస్యను పరిష్కరించడం కోసం అధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారబోయిన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మీరు తీసుకొచ్చిన డిమాండ్స్‌ను అన్ని జిల్లాల్లో చర్చించి త్వరలోనే హైదరాబాదులో పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మికుల అమాలి కార్మికుల సమస్యలను తమ మేనిఫెస్టోలో పెట్టిన వారికి ఓటు వేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు సిహెచ్ రాజారెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సీపీఎం నాయకులు పాతూరు సుగుణమ్మ, లింగాల రాములు, భారతాల ఉపేందర్, రాజు దండుగుల రాజు, చామకూర యాకూబ్, గూడెల్లి రాజు, కేమిడి మల్లయ్య, దేవరాజుల కనకయ్య, బాలెముల ఉప్పలయ్యా కొలుపుల సుధాకర్, మోటి శ్రీశైలం, దయ నగేష్, ఎడబెల్లి పోచయ్య, పాకాల స్వామి, చెల్లూజు మల్లేశం, రావుల సదానందం, అరే మీ బొట్ల రాములు, కావాటి యాదగిరి, తేజాపతి విజయ కొట్టే రజిత తోట సుశీల చింతల స్వరూప, గోలనుకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి ఒకరు మృతి



నవతెలంగాణ-నర్సింహులపేట

గడ్డి మందు తాగి మృతి చెందిన సంఘటన మండలంలోని జగ్గు తండా శివారు చింతల్ తండాలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మద్యానికి అలవాటు పడి వ్యవసాయాన్ని పట్టించుకోవడంలేదని భార్య మందలించినందుకు చింతల్ తండాకు చెందిన బానోత్ కిరణ్ (40) శనివారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో గడ్డి మందు తాగగా మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి 11 గంటలకు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. ఆయన భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి : యూత్ కాంగ్రెస్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ను అధిక మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట రంజిత్ కోరారు ఆదివారం భూపాలపల్లి మండలంలోని గొల్లబుద్ధారం తండా, చికనపెల్లి గ్రామాలలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి ఉడుత మహేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల కిషోర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జీవన్, ముఖ్య నాయకులు తాళ్ళపెల్లి సాయి తేజ,రాజు ఆయా గ్రామాల అధ్యక్షులు,ముఖ్య నాయకులు చందు,నవీన్, జీవన్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ వార్డ్ సభ్యుడు మిట్టపల్లి కుమార స్వామి యూత్ నాయకుడు మొలంగూరి శ్యామ్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసిం హారావు, మండల అధికారప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, నాయకులు తోట శ్రీనివాస్, రవి కిరణ్, ప్రవీణ్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధం

- సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం ప్రారంభోత్సవం
- డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితబంధు యూనిట్లు పంపిణీ
- రామన్న రాకతో బీఆర్ఎస్‌లో ఉత్సాహం
- సుభాష్ కాలనీ క్రీడా మైదానంలో బహిరంగ సభ
- గండ్ర దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు(సోమవారం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు సర్వం సిద్ధమైంది. జిల్లా కేంద్రంలో సమీకత కలెక్టర్ కార్యాలయంతోపాటు జిల్లా పోలిస్ కార్యాలయం ప్రారంభించనున్నారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్, రెండో విడత దళిత బంధు, గహలక్ష్మి లబ్ధిదారులకు అందజేయనున్నారు. మంత్రి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను పూర్తి చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ క్రీడా మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మంత్రి కేటీఆర్ తోపాటు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తోపాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు.





మంత్రి పర్యటన వివరాలు..

- హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా భూపాలపల్లికి చేరుకుంటారు.
- ఉదయం 10:15 నిముషాలకి జయశంకర్ జిల్లా సమీకత జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు.
- ఉదయం 10:45 నిముషాల కు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను ప్రారంభిస్తారు.
- ఉదయం 11:00 లకి సర్దార్ సర్వాయ్ పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.
- ఉదయం 11:15 నిముషాలకి జయశంకర్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు.
- ఉదయం 11:45 నిముషాలకి సుభాష్ కాలనీ అంగడి మైదానం లో జరిగే బహిరంగ సభ లో పాల్గొంటారు.

నవతెలంగాణ-భూపాలపల్లి

రామన్న రాకతో బీఆర్ఎస్‌లో నూతన ఉత్సాహం నెలకొంది. భూపాలపల్లి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, హోర్డింగులు తోరణాలతో గులాబీమయమైంది. భారీగా స్వాగత ఏర్పాట్లు జరుగుతున్నాయి. జయశంకర్, అంబేద్కర్ కూడలిలో బీఆర్ఎస్ జెండాలు రెపరెపలాడుతున్నాయి. భూపాలపల్లి శివారు ప్రాంతాల నుండి మొదలు జిల్లా కేంద్రం వరకు ఘనంగా స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. డివైడర్ల మీదుగా గులాబీ జెండాలను అలంకరించారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ క్రీడా మైదానంలో జరిగే భారీ బహిరంగ సభకు సుమారు 20వేల జనాభాను తరలించేందుకు సమాయత్తమయ్యారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వరంగల్ జెడీప చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. 3రోజులుగా భూపాలపల్లి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి జన సమీకరణకు సూచనలిస్తూ 20వేలమందిని తరలించేందుకు సమాయత్తమయ్యారు. బహిరంగ సభలో పురపాలక మంత్రి కేటీఆర్ జిల్లాకు మరిన్ని వరాల జల్లు కురిపించే విధంగా ఏర్పాట్లు చేశారు.

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నేడు జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటనలు విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సమీకత జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించి మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... మంత్రి కేటీఆర్ ఉదయం హైదరాబాదు నుంచి హెలికాప్టర్ ద్వారా భూపాల పల్లి జిల్లాకు చేరుకుంటారని, సమీకత కలెక్టరేట్ వద్ద హెలిపాడ్ ను సిద్ధం చేయాలని, మంత్రి కేటీఆర్ పర్యటన ముగిసే వరకు మంత్రి సహాయక బందానికి, ఇతర ఉన్నతాధికారులకు అవసరమైన వసతి ఏర్పాట్లు కలెక్టరేట్లో కట్టుదిట్టంగా జరగాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూపాల పల్లి జిల్లాలో 15 ఎకరాల స్థలంలో సమీకత జిల్లా అధికారుల సముదాయ భవనాన్ని రూ.59కోట్ల45 లక్షలతో ప్రభుత్వం నిర్మించిందని, 4 లిఫ్టులు, 200 కార్ కార్ల పార్కింగ్ సౌకర్యంతో అన్ని రకాల వసతులతో సమీకత జిల్లా అధికారుల భవన నిర్మాణం జరిగిందని, జిల్లాలో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్ ముందుగా సమీకృత జిల్లా అధికారుల భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సమీకత జిల్లా అధికారుల సముదాయ ప్రారంభోత్సవం నేపథ్యంలో శిలాఫలకాన్ని ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయాలని, ముఖ్యఅతిథిక గాడ్ ఆఫ్ హానర్, రిబ్బన్ కటింగ్ వద్ద అవసరమైన వసతులు ముందస్తుగా ఏర్పాటు చేయాలని, కలెక్టర్ ఛాంబర్ వద్ద సర్వ మత ప్రార్థనలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం సమావేశ మందిరంలో ముఖ్య అతిథిలతో సమావేశం ఉంటుందని, సమావేశం మందిరంలో ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బంది ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ డబుల్ బెడ్ రూమ్ భవనం ప్రారంభం ఎస్పీ భవన ప్రారంభం బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సమావేశం అనంతరం మళ్లీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం భోజనం చేస్తారని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కట్టెదటంగా చేయాలని అధికారులకు సూచించారు, మధ్యాహ్న భోజన అనంతరం హెలికాప్టర్ మార్గం ద్వారా మంత్రి కేటీఆర్ పరకాల బయలుదేరుతారని తెలిపారు. అధికారులు విధులను పకడ్బందీగా నిర్వహించి మంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

నేడు నూతన జిల్లా పోలిస్ కార్యాలయం ప్రారంభం : ఎస్పీ



రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గారు మరియు మంత్రుల బందం రేపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ. 25.90కోట్లతో, 37 ఏకరాల స్థలంలో, 50,263 చదరపు అడుగుల విస్తీర్ణంలో సువిశాలంగా నిర్మించిన భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించన్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ అన్నారు. నేడు మంత్రుల పర్యటన నేపథ్యంలో ఎస్పి భూపాలపల్లి పట్టణంలో విస్తతంగా పర్యటించారు. పోలీసు బందోబస్తు, హెలిప్యాడ్ స్థలం, పబ్లిక్ మీటింగ్ స్థలాన్ని పరిశీలించారు. మంత్రి కేటీఆర్ గారు భూపాలపల్లి పట్టణంలో రేపు డబుల్ బెడ్ రూం, కలెక్టర్ కార్యాలయాన్ని, వివిధ ప్రారంభోత్సవాలతోపాటు, పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొననున్నారని తెలిపారు. మంత్రుల పర్యటనలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రూట్ బందోబస్తు, హెలిప్యాడ్ బందో బస్తు, బహిరంగ సభ బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నాయని, దాదాపు 1000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఎస్పీ వెంట ఏఆర్ అదనపు ఎస్పీ వి శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, కాటారం డీఎస్పీ జి రామ్మోహన్‌రెడ్డి, భూపాలపల్లి సీఐ రామ్ నర్సింహారెడ్డి ఉన్నారు.

ఏటూర్ నాగారం కొత్త రెవెన్యూ డివిజన్

- గెజిట్ నోటిఫికేషన్ జారీ..
- అభ్యంతరాలు, సూచనలుంటే
- 15 రోజుల్లోగా అందజేయాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఏటూర్ నాగారం కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై గెజిట్ ను విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం తెలిపారు. జిల్లాలో కొత్త రెవిన్యూ డివిజన్ ఏటూర్‌నాగారంను ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 363/ 2023, ఈనెల 7న జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలుగు, ఇంగ్లీష్ రెండు భాషల్లో విడుదల చేసినట్లు తెలిపారు. ఏటూరునాగారం కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఏమైనా అభ్యంతరాలు గానీ, సూచనలు గానీ ఉంటే ఇంగ్లీషు లేదా తెలుగు భాషల్లో లిఖిత పూర్వకంగా 15 రోజుల్లోగా నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ గెజిట్ నోటిఫికేషన్‌ను అన్ని జిల్లా కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో ప్రచురించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఆశాలకు కనీస వేతనం అమల్జేయాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి కారం రజిత,
- సీఐటీయూ జిల్లా నాయకులు ఉపేంద్ర చారి



నవతెలంగాణ -ములుగు

ఆశా లకు తక్షణమే పనిని బట్టి పారితోషికాల జీవో రద్దు చేసి కనీస వేతనం అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కారం రజిత, సీఐటీయూ జిల్లా నాయకులు ఉపేంద్ర చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా 14 వ రోజు జిల్లా కేంద్రంలో ఆశా యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల అధ్యక్షతన వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. కారం రజిత, ఉపేంద్ర చారి మద్దతు తెలిపి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో అందరికి నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలకు ఫిక్స్ వేతనం తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఒక్క తెలంగాణ లోనే ప్రజా ప్రతినిధులకు అత్యధికంగా వేతనాలు ఇస్తున్నప్పుడు ఆశాలకు ఎందుకు ప్రకటించడం లేదని అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధిలకు ఫిక్స్ వేతనాలు తక్షణమే రద్దు చేసి పనికి తగ్గ పారితోషికాలు అమలు చేయాలని అన్నారు. కేరళ,పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో ఫిక్స్ వేతనాలు ఇస్తున్నారని అన్నారు. ధనిక రాష్ట్రంలో పనిని బట్టి పారితోషికాలు ఇవ్వడం హేయమైన చర్య అన్నారు.ఆశాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారించాలని కోరారు. ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ ఐద్వా జిల్లా నాయకురాలు జిమ్మ జ్యోతి, రమాదేవి, రజిత, వజ్ర, శ్రావణి, శిరీష, కవిత, సుజాత, సమ్మక్క మాదవి, రమా, అరుణతో పాటు 50మంది ఆశాలు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల వంటా వార్పు

నవతెలంగాణ-మంగపేట

తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆదివారం ఆశవర్కర్లు వంటా వార్పు కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల మండల శాఖ అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ కనీస వేతనం అమలు, ఉద్యోగ భద్రత కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు తాము చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 14 రోజులకు చేరుకుందని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్ల శ్రమను, సేవలను గుర్తించి డిమాండ్లను అంగీకరించే వరకు సమ్మెను విరమించబోమన్నారు. ఆశ వర్కర్లు దేవేంద్రమ్మ, వజ్ర, స్వరూప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

14వ రోజుకు చేరిన ఆశా వర్కర్ల సమ్మె

నవతెలంగాణ-చిట్యాల

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్లు తాసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె ఆదివారం 14వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల ఆశా వర్కర్ల అధ్యక్ష కార్యదర్శులు కుంచాల రాధిక, తాటిపల్లి సాయి వేద మాట్లాడారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇచ్చి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్..

- ప్రతిపక్షాలవి మతిస్థిమితం లేని మాటలు
- ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



నవతెలంగాణ-రేగొండ

విద్యా, వైద్య రంగాలతోపాటు సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జుబ్లీ నగర్, రంగయ్యపల్లి, రేపాకపల్లి, రేపాక, కనిపర్తి, నాగుర్లపల్లి, రాయపల్లి, దమ్మన్నపేట, రూపురెడ్డి పల్లి గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. పోచంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మహిళలకు బతుకమ్మ చీరలు, యువతకు ఆటవస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడారు. కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్లు, పంచాయతీ భవనాలు, అంతర్గత రోడ్లు, స్మశాన వాటికల నిర్మాణాలు, డంపింగ్ యార్డ్‌ల నిర్మాణాల వంటి ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. కార్పొరేట్ స్థాయి విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వగురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంతోపాటు అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. కేజీ టు పీజీతోపాటు గుణాత్మక విద్యనందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు 9 వైద్య కళాశాలలు ప్రారం భించినట్లు గుర్తు చేశారు. భూపాలపల్లిలో100 పడకల ఆసుపత్రితో పాటు, వైద్య కళాశాలను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దావకానాలను ఏర్పాటు చేసి, వైద్యులను నియమించినట్లు తెలిపారు. మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తు న్నామని అన్నారు. ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తున్నామని తెలిపారు. యువతకు క్రీడా పరికరాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు అందిస్తుంటే కొందరు ప్రతిపక్ష నాయకులు మూడు గంటల కరెంటు చాలని మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, జెడ్పిటిసి సాయిని విజయ, పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్‌రావు, జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ మహేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీం, స్థానిక సర్పంచులు నడిపెల్లి శ్రీనివాసరావు, జంగేటి నరేష్, దగ్గు సంధ్య వెంకన్న, పొరెడ్డి రమణారెడ్డి, చేపూరి రజిత ఓదెలు, పొనగంటి తిరుపతి, దాసరి నారాయణరెడ్డి, బండారి కవిత దేవేందర్, ఎంపీటీసీలు శనిగరపు వెంకన్న, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, ఐలి శ్రీధర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, గండ్ర యువసేన మండల అధ్యక్షులు గంజి రజనీకాంత్, నాయకులు కుందురు విద్య సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ స్మరిస్తూనే ఉంటుంది : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి

- ఘనంగా జీవీ స్మారక సభ



నవతెలంగాణ-వెంకటాపురం

బౌతికంగా వ్యక్తి మన మధ్య లేకపోయినా పార్టీ ఎదుగుదలకు ,గిరిజన,గిరిజనేతర,కూలీల హక్కుల కొరకు చేసిన పోరాటాలు సీపీఐ(ఎం) ప్రతి ఏడాది గుర్తు చేస్తూనే ఉంటుందని జీవీ 13 వర్ధంతి సభలో సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి గుర్తు చేశారు. గుర్రం వెంకటేశ్వర్లు వర్ధంతి సభ వంకా రాములు అధ్యక్షతన ఆదివారం రోడ్లు భవనాల శాఖ అతిథి గహంలో జరిగింది. వెంకటరెడ్డి పాల్గొని కార్యకర్తల ను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీకి , పార్టీ ఎదుగుదలకు గుర్రం చేసిన సేవలను 13 ఏళ్లుగా ప్రతి సంవత్సరం వర్ధంతి సభను పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి గుర్తు చేసుకుంటున్నామన్నారు. వెంకటేశ్వర్లు ప్రకాశం జిల్లాలో ధనిక వర్గంలో జన్మించి ఎక్కడికి వ్యవసాయ పనుల నిమిత్తం వచ్చారన్నారు. ఈ ప్రాంతానికి వచ్చి భద్రాచలం డివిజన్‌లో సీపీఐ(ఎం) చేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షి తుడై సీపీఐ(ఎం) పార్టీకి దగ్గర అయ్యారన్నారు. పార్టీలో సభ్యునిగా చేరి పార్టీ లో డివిజనల్ నాయకుడు,రెండు పర్యాలు మండల కార్యదర్శిగా పేదల పక్షాన పలు పోరాటాలు నిర్వహించాని గుర్తు చేశారు. మండలంలో పార్టీ ఎదుగుదలకు కృషి చేశారని కొనియాడారు. గుర్రం వెంకటేశ్వర్లు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తొలుత బస్టాండ్ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు గ్యానం.వాసు, గుర్రం వెంకటేశ్వర్లు సోదరులు ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం పుల్లారావు, ఆదినారాయణ,పోశాలు, సత్యం, చిరంజీవి, ఇర్ప శ్రీను, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఏపీఎం మంజుల



నవతెలంగాణ-చిట్యాల

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. ఆదివారం మండలంలోని నైన్‌పాక, బౌసింగ్‌పల్లి, జడల్‌పేట, వరికోల్‌పల్లి గ్రామా లకు నైన్ పాక రైతు వేదికలో ఏపీఎం మంజుల ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళ సంఘాలకు ఉచిత కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వశక్తితో మహిళలు ఆర్థిక బలోపేతమయ్యేందుకు పంపిణీ చేసిన ఉచిత కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యకమంలో నైన్‌పాక సర్పంచ్ తొట్ల లక్ష్మి ఐలయ్య, ఎంపీటీసీ కట్టేకోళ్ళ రమేశ్, జడల్‌పేట సర్పంచ్ కామిడీ రత్నాకర్‌రెడ్డి, బావుసింగ్‌పల్లి సర్పంచ్ దామరబో యిన నారాయణరావు, ఉపసర్పంచ్ అజ్మీరా కిరణ్ నాయక్, వరికొల్‌పల్లి సర్పంచ్ పెండెం సాంబయ్య, ఉపసర్పంచ్ చేన్నవెన శిరీష రవి, తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ పోట్ల నగేష్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ కానుకగా మహిళలకు చీరలు పంపిణీ చేస్తుందన్నారు. రామారావు, సత్యం, భరత్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామంలో ఆదివారం బతుకమ్మ చీరలు, క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, వైస్ ఎంపీపీ పద్మా రవీందర్‌రెడ్డి, బండం పుష్పలత లక్ష్మారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నదని అన్నారు. ఉప సర్పంచ్ మడక శ్రీలతతిరుపతిరెడ్డి, వార్డు మెంబర్ సింగిరెడ్డి రజితరమేష్‌రెడ్డి, తగరం దేవేందర్, కార్యదర్శి దారకుంట రాజు, రేషన్ డీలర్ లక్ష్మారెడ్డి, అంగన్వాడీ టీచర్ శ్రీలత లక్ష్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మత్, క్రీడాకారులు రాజు, చంద్ర శేఖర్, సతీష్, శ్రావణ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లి కోట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం రాజక్క సమ్మయ్య అధ్యక్షతన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. దసరా క్రీడా కానుకలుగా టీ షర్ట్స్, వాలీబాల్,క్రికెట్ కిట్లు, వ్యాయామ వస్తువులు అందజేశారు. క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నారు. గ్రామ పంచాయతీ ద్వారా వ్యాయామ శాల పరికరాలు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉమ్మడి మండల స్థాయిలో దసరా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఉప సర్పంచ్ శ్రీశైలం యాదవ్ వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లాలో పరిపాలన సౌలభ్యం కొరకు తాడ్వాయి, ఏటూర్ నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాలతో ఏటూర్‌నాగారాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దండుగుల మల్లయ్య మాట్లాడుతూ ఏటూర్ నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్ హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ములుగు బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ రుణం తీర్చుకుంటామని చెప్పారు. పొదెం కష్ణ ప్రసాద్, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ కొర్నెబెల్లి శివయ్య, మాజీ చైర్మన్ రేగ నర్సయ్య, డైరెక్టర్ పులుసు పురుషోత్తం, వైస్ ప్రెసిడెంట్ చల్ల రజినికర్ రెడ్డి, ఆలేటి ఇంద్రారెడ్డి, బండారు చంద్రయ్య, బంగారు సాంబయ్య, ఈక రామయ్య, తాటి రాంచందర్, పత్తి గోపాల్ రెడ్డి కల్లూరి లక్ష్మయ్య గంట మనోజ్ రెడ్డి, వంశీ, తుమ్మల రాజేందర్, బండారు అనిల్, పురుషోత్తం, సాంబయ్య, నవీన్, నరేష్ కొర్నెబెల్లి శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

మంగపేట : రాష్ట్ర ప్రభుత్వం ఏటూరునాగారం మండల కేంద్రాన్ని రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసిన శుభసంధర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మండలంలోని రాజుపేట నుండి కమలాపురం వరకు బారి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తో సాధ్యమన్నారు. ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేయడంలో కృషి చేసిన మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతికి, జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, యడ్లపెల్లి నర్సింహారావు, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు, చిలకమర్రి రాజేందర్, గాదె శ్రీనివాస్ చారి, కుంట ఏడుకొండలు, మాలికంట శంకర్,రాజమల్ల సుకుమార్,చల్లగురుగుల తిరుపతి, పోదె కృష్ణప్రసాద్, కొమరం రాంమూర్తి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | అక్టోబర్ 09, 2023 | www.navatelangana.com

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ –తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం, కొత్తూరు సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా నేడు(సోమవారం) నార్లాపూర్, కొత్తూరు, బయ్యక్కపేట, వెంగళాపూర్, ఎల్బాక, పడిగాపూర్ గ్రామాల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని టీఎస్ ఎన్పీడీసీ ఎల్ సబ్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్ ప్రకటనలో తెలిపారు. మేడారం ప్రాంతంలో సబ్‌స్టేషన్లో పిటీఆర్ మార్పడం మూలంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ ప్రాంతంలోని గృహ, వ్యాపార, పరిశ్రమలకు సంబంధిత వినియోగదారులు సహకరించాలని కోరారు.

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

నవతెలంగాణ – ములుగు

దేవరగిరి పట్నం గ్రామంలో మీతి చెందిన మాజీ ఎంపీటీసీ జగన్నాథం, ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డకు చెందిన పాముకంట్ల ఏసేపు, బండారుపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఇండ్ల సుజాత మామ మలి శెట్టి, అంకన్న గూడెం సర్పంచ్ చింత నారాయణ తల్లి యాకమ్మ మృతిచెందగా జెడ్పీ చైర్‌పర్సన్ బాధిత కుటుంబాలను ఆదివారం పరామర్శించారు.

సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ–మల్హర్‌రావు

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ నిర్మాణ పార్టీ, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. ఆశాలు చేపట్టిన నిరవధిక సమ్మెకు తెలంగాణ నిర్మాణ పార్టీ తీన్మార్ మల్లన్న టీం తరుపున సంపూర్ణ మద్దతు ఆదివారం ప్రకటించి ఆర్థిక సహాయం చేశారు. ఆశాల సమస్యల పరిష్కారానికి తీన్మార్ మల్లన్న టీం అండగా ఉంటుందన్నారు. వారికి కనీస వేతనం రూ. 18వేలు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత,ప్రమాద బీమా రూ.లక్షలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు తదితర డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

తరలిన జిల్లా ముదిరాజ్‌లు

నవతెలంగాణ – ములుగు

ములుగు జిల్లా నుంచి ముదిరాజ్ సంఘం నాయకులు హైదరాబాద్ ఫరేడు గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు ఆదివారం తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో అచ్చునూరి కిషన్ ముదిరాజ్, అల్లం రాంచందర్ ముదిరాజ్, ఉప్పు మహేందర్ ముదిరాజ్, ఒన్నాల సాంబయ్య ముదిరాజ్, ఒన్నాల బిక్షపతి ముదిరాజ్, నర్ర రవిశంకర్ ముదిరాజ్, ఒన్నాల చిన్ని ముదిరాజ్, అల్లం మహేందర్ ముదిరాజ్, ఐరవేని శ్రీను ముదిరాజ్, తదితరులు ఉన్నారు.

దుద్దిళ్లపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోం... : కాంగ్రెస్

నవతెలంగాణ–మల్హర్ రావు

మచ్చలేని నాయకుడైన జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై కొందరు బిఆర్ఎస్ నాయకులు ఫెక్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ చేయడం సరికాదని దానిని ఖండిస్తున్నామని, పోలీస్ అధికారులు విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం మాట్లాడారు. ఫెక్ వీడియోలో చెల్పూర్ జెన్కో కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు మంథని నియోజకవర్గంలోని కాటారంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆ ప్లాంటును రూ.400 కోట్ల స్కామ్ చేసి పక్క నియోజకవర్గం భూపాలపల్లికి మంత్రి హోదాలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు తరలించారని చెప్పడం సరికాదన్నారు. తమ నాయకునిపై బురద చల్లే ప్రయత్నం చేయడం తగదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే ప్రయత్నం చేస్తున్న వారిని, ఫేక్ వీడియో క్రియేటివ్ చేసిన వారిని గుర్తుంచి శిక్షించాలని డిమాండ్ చేశారు.

13న 'పుట్ట మధన్న కప్' క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ–మహదేవపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌లో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు అలీంఖాన్ పర్యవేక్షణలో అక్టోబర్ 13 నుండి మహదేవపూర్ పలిమెల మండలాలస్థాయి 'పుట్ట మధన్న కప్' క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో విజేతలైన టీం లకు ప్రథమ బహుమతిగా 20వేలు,ద్వితీయ బహుమతిగా 10వేలు నగదు పారితోషికంగా అందచేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు 7997744779, 9177760852, 9701391684లో సంప్రదించాలని సూచించారు.

ఈ-సేవలు బంద్....?

- 10 రోజులుగా సమ్మెబాటలో జిపి ఆపరేటర్లు
- ఉద్యోగ భద్రత,వేతనాలు పెంచాలని డిమాండ్
- జీపీ కార్యాలయాల్లో పేరుకపోతున్న ఫైళ్లు
- ఎన్నికల వేళ మా మొర ఆలకించాలని వేడుకోలు

నవతెలంగాణ–మల్హర్‌రావు

పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం,సేవల్లో వేగం పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ–పంచాయతీలను తీసుకోవచ్చింది. ఇందులో సేవలందించేందుకు కంప్యూటర్ ఆపరేటర్లను నియమించింది.అయితే వారికి వేతనాలు పంచాయతీలే చెల్లించాలని చెప్పడంతో వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోక నానా అవస్థలు పడుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం వారి మొర ఆలకిస్తుందన్న నమ్మకంతో ఉద్యోగులు పలు డిమాండ్లతో గత నెల 29 నుంచి సమ్మెబాట పట్టారు. దీంతో గ్రామాల్లో సేవలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

ఇంటర్నెట్ ఆధారంగా పంచాయతీలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో 2014–15లో ఈ–పంచాయతీ వ్యవస్థకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ముందుగా జిల్లా పంచాయతీ కార్యాలయంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్(డిపిఎం) తరువాత గ్రామాల్లో క్లస్టర్ల వారిగా కంప్యూటర్ ఆపరేటర్లను ఔట్ సోర్సింగ్ పద్దతిలో క్వారీ సంస్థ ద్వారా నియమించింది.అపరేటర్లందరికి 14వ ఆర్థిక సంఘము పరిపాలన నిధుల కింద 10 శాతం కేటాయించింది. నెలకు రూ.8 వేలకు తగ్గకుండా చెల్లించాలని ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం జిల్లాలో డిపిఎంతోపాటు 25మంది ఆపరేటర్లు పనిచేస్తున్నారు. ఒక్కొక్క ఆపరేటర్ 8 నుంచి 10 పంచాయతీల పనులు చేస్తున్నారు. ప్రతి పంచాయతీలో ప్రజలకు అందిస్తున్న అన్ని రకాల సేవలను కంప్యూటకరిస్తున్నారు.ప్రభుత్వానికి కావాల్సిన సమాచార నివేదికలను రూపొందించడం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు,పల్లెప్రగతి, హరితహారం, జనన,మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తి మార్పిడి,వ్యాపార లైసెన్సులు, భవన నిర్మాణ, ఆసరా పింఛన్లు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లు, దళిత, బిసి బంధు, పార్లమెంట్, అసెంబ్లీ,స్థానిక సంస్థల ఎన్నికల పనులు చేస్తున్నారు.ఈ–గ్రామ్ స్వరాజ్,ప్లాన్ ప్లస్, పిఎఫ్ఎంఎస్, ఆస్తుల జియో ట్యాగింగ్, లోకల్ గవర్నెన్స్, డైరెక్టరీ పంచాయతీ కార్యదర్శులు చేసే పనులన్నీ వెబ్సైట్ లో పొందుపరచడం వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు.వీరిని పర్యవేక్షించేందుకు జిల్లాకు ఒక్కరి చొప్పున డిపిఎంలను నియమించింది. ఔట్ సోర్సింగ్ పద్దతిలో పనిచేస్తున్న వీరంతా చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారు.సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోయింది.



డిమాండ్లు ఇవే....

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి డీపీఎంకు మొదటి పిఆర్సీ ఇవ్వడంతోపాటు పెన్షన్ చెల్లించాలి.

మండల పరిషత్ పంచాయతీల్లో పనిచేస్తున్న ఈ–పంచాయతీ ఆపరేటర్లకు రూ.22 వేల వేతనం,ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలి.

ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులు వర్తింపజేయాలి.

మహిళ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి.

ఎవరైన మరణిస్తే కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలి.

అధికారుల కనుసన్నల్లో...అంతా జరిగినా...

చేయని తప్పుకు లైన్ మెన్ పై వేటు

తప్పు ఒప్పుకున్న కాంట్రాక్టర్, వినియోగదారుడు

లైన్ మెన్ పై శాఖపరమైన చర్యలు ఆదిలాబాద్ కు బదిలీ

తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్న అధికారులు

నవతెలంగాణ–గణపురం



చేయని తప్పుకు నన్ను బలి చేశారని అధికారుల కనుసన్నల్లో జరిగిన తమను అనవసరంగా బదిలీ చేశారని చెల్పూర్ లైన్‌మెన్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఆదివారం నవతెలంగాణతో మాట్లాడుతూ... చెల్పూర్ గ్రామానికి చెందిన నడిపెల్లి చరిత రావు జూలై 2022లో నూతన ఇంటిని నిర్మించి విద్యుత్ మీటరు కోసం మీ సేవాలో డిడి తీశారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ నుండి ఇల్లు చాలా దూరం గా ఉండటంతో ఏఈ ఎస్టిమేషన్ వేయడంతో భారీగా ఆర్థిక భారం కావడంతో విరమించుకున్నారు. ఇన్ లీగల్‌గా విద్యుత్ సరఫరా పొందటంతో వారి పై విద్యుత్ అధికారులు కేసు నమోదు చేశారన్నారు. సదరు వినియోగ దారులు చరిత రావు కరెంట్ అత్య అవసరం అయి 13 విద్యుత్ స్తంభాలు, డిటిఆర్ కొనుగోలు చేశారని. అయితే ఆ స్తంభాలను పాతడానికి విద్యుత్ కాంట్రాక్టర్ శ్రీకాంత్ ద్వారా ఆయుష్ కళాశాలలో పనిచేసే కూలీలతో విద్యుత్ లైన్ పూర్తి చేసి కనెక్షన్ ఇప్పించుకున్నారన్నారు. స్తంభాలు వేసే సమయంలో ఆయుష్ ఆసుపత్రి వద్ద విద్యుత్ శాఖ అధికారులు పనులను పర్యవేక్షించారన్నారు. ఇపుడు మాత్రం తమకేమీ సంబంధం లేదని లైన్ మెన్ పై నెట్టివేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదిలా ఉండగా ఆఫీస్‌కు విద్యుత్ మీటరు రావటంతో అన్ని క్లియరెన్స్‌లు ఉంటే మీటరు వస్తుంది కాబట్టి వచ్చిన మీటరు ను నన్ను బిగించమని చెప్పారని తెలిపాడు అనుమానం వచ్చిన శ్రీనివాస్ ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వగా కాంట్రాక్టర్, వినియోగ దారులు చరిత పై పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారని. దీంతో చరిత, కాంట్రాక్టర్ శ్రీకాంత్ చేసిన తప్పు ఒప్పుకుని లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చారని తెలిపారు. అయితే దీనికి మీటరు ఎలా మంజూరు చేశారో విచారణ చేయకుండా మీటరు బిగించిన నన్ను పై శాఖపరమైన చర్యలు తీసుకొని ఆదిలాబాద్‌కు బదిలీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఈ విషయమై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ కోరారు.

అధికారులకుతెలిసే చేశాను

సంబంధిత వినియోగదారుని మీటర్ బిగించే ముందు అధికారులకు తెలియజేశానని బాధితుడు లైన్ మెన్ శ్రీనివాస్ తెలిపారు. మీసేవా ద్వారా సదరు వ్యక్తి మీటర్ కు దరఖాస్తు చేసుకోగా నిబంధనల మేరకే జిల్లా కార్యాలయం నుండి మీటరు తేవడం జరిగిందని ఇందులోకి తనకు ఎలాంటి ప్రమేయం లేదని శ్రీనివాస్ తెలిపారు.

మంత్రి పర్యటనను అడ్డుకుంటాం : కాంగ్రెస్

నవతెలంగాణ–భూపాలపల్లి టౌన్

నేడు జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ అర్బన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018లో కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అభివృద్ధిని మర్చిపోయారని ఆరోపించారు. ఆరు నెలల క్రితం భూపాలపల్లికు వచ్చిన కేటీఆర్ ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి పనులు ప్రారంభించ లేదన్నారు. జిల్లాలో ఒక్కరికి నిరుద్యోగ భృతి అందలేదని,ఎస్సీ హాస్టళ్లలో పిల్లలకు భోజనాలు పెట్టే పరిస్థితి లేదన్నారు. సమస్యలు పరిష్కారం కాకుండా భూపాలపల్లిలో అడుగు పెడితే మంత్రి కేటీఆర్ ను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ కోశాధికారి వెంకీ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అర్బన్ అధ్యక్షులు పథ్వీరాజ్, ఎస్సీ సెల్ అర్బన్ అధ్యక్షులు బౌతు రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రజనీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రెండో వార్డు అధ్యక్షులు బౌతు రాజేష్, శ్రావణ్, మహేష్, నాను, తదితరులు పాల్గొన్నారు.

సీతక్క శ్రమకు ఫలం... రెవెన్యూ డివిజన్

నవతెలంగాణ–మంగపేట

ఈ ప్రాంత ఎమ్మెల్యే సీతక్క శ్రమ వల్లే ఏటూరునాగారం మండలకేంద్రం రెవెన్యూ డివిజన్‌గా మారిందని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి అన్నారు. ఏటూరునాగారం మండలంను రెవెన్యూ డివిజన్‌గా గుర్తిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా సెక్రటరీ తూడి భగవాన్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ మైబూబ్ ఖాన్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్యా శ్యాంలాల్, మండల వర్కింగ్ కమిటీ మండల అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆది నారాయణ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయతుల్లా , మండల సీనియర్ నాయకులు తోట అశోక్, సయ్యద్ హుసేన్, పూనెం ప్రశాంత్, గాదె సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

దామరకుంటను మండలంగా ప్రకటించాలి

నవతెలంగాణ – కాటారం

కాటారం మండలంలోని దామరకుంట సమీప ప్రాంతాలను కలుపుకొని కొత్త మండలంగా ప్రకటించాలని కాటారం డివిజన్ యాదవ సంఘం అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దామరకుంట గ్రామం చుట్టూ విలాసాగర్, గంగారం, ధర్మసాగర్, గుమ్మాలపల్లి ,జాదురావుపేట, వీరాపూర్ , ఒడిపిల్లవంచ, గుండ్రాత్ పల్లి మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ అతి సమీపంలో ఉన్నాయని అన్నారు. వీటికి దామరకుంట గ్రామం ఐదు లేదా ఆరు కిలో మీటర్ల దూరంతో పాటు నైసర్గికంగా, భౌగోళికంగా అణువుగా ఉందన్నారు.వ్యాపార సముదాయంతో అభివృద్ధి చెందుతుందన్నారు. 1986లో కొత్త మండలం ప్రకటించే సమయంలో కాటారం మండలానికి చెందిన కొందరు నాయకులు అక్కడికి తరలించారన్నారు. పూర్వంలో దామరకుంట మండల ఏర్పాటుకు పోలీస్ స్టేషన్‌ను, టెలిఫోన్ లైన్ ను, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. కాటారం మండలం ఏర్పడడంతో పోలీస్ స్టేషన్‌ను, హాస్పటల్ ను ఇక్కడి నుండి తరలించారని తెలిపారు. గతంలో ప్రతిపాదన ఉన్న దామరకుంటను మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు.

ఎమ్మెల్యే కు దమ్ము ధైర్యం ఉంటే పోలీస్ లు లేకుండా తిరగాలి

అభివృద్ధి ముసుగులో దోచుకుంటున్న ఎమ్మెల్యే చల్లా ఎన్ని నిధులు తెచ్చావో శ్వేత పత్రం విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్



దళిత బంధు,డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి వంటి హామీలను నెరవేర్చని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి దమ్ముధైర్యం ఉంటే పోలీస్ బందోబస్తు లేకుండా గ్రామాలలో తిరగాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా విజయ చందర్ రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో నాగయ్యపల్లి గ్రామానికి చెందిన యువకులు విజయ చందర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే వాటితో గ్రామాలు అభివృద్ధి చెందాయని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ఎన్ని నిధులు విడుదల చేశాయో స్వేచ్ఛ పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు ఎక్కడికైనా మేము వస్తాము నువ్వు వస్తావా దమ్ముంటే కాస్కో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని అన్నారు.నీ అవినీతి అక్రమాలు, కాంట్రాక్టు పేరుతో నాసిరకం పనులు చేస్తూ చేస్తున్న అవినీతి ప్రజలకు తెలిసిపోయాయి అందుకే ఎక్కడికి పోయిన మహిళలు తరిమితరిమి ఉరికిస్తున్నారు.నీ పతనం మొదలైంది రాబోయే ఎన్నికలతో నీ అడ్రస్ గల్లంతు అవుతుందని విజయ చందర్ రెడ్డి జోస్యం చెప్పారు.బిజెపి పార్టీని గాని నాయకులను గాని విమర్శించిన సహించేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు.ఓటమి భయముతో మతితప్పి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి 100 రోజుల్లో నీ చరిత్ర పూర్తవుతుందని అన్నారు..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన నిధులతో సీసీ రోడ్లు,స్మశానవాటికలు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి,పోగుల యాదగిరి, రమేష్,ఊగ సాయి, మాదాసి నవీన్,కార్తీక్, గుండాల ఆది, సిద్ధు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కాశిబుగ్గ స్వశక్తి భవన్ లో ఆదివారం కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. పేదవారు కూడా బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బోట్ల సదానందం, ఆర్టిఏ మెంబర్ గోరంటల మనోహర్, డివిజన్ అధ్యక్షులు ఈటెల ఉమా మహేందర్, నాయకులు నూకల రాణి, వేముల నాగరాజు, గణిపాక సుధాకర్, సిలువేరు రాజు, కలివేలు రాజు, మామిడి ముత్తయ్య, రేపూడి కిరణ్, జంగం మల్లేశం, దేవరకొండ చంద్రమౌళి, ఆర్నీలు సఫియా, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పెద్ది స్వప్న పరామర్శ



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం రెడ్లవాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్ యాదవ్ మతికి సంతాపం తెలిపి బాధిత కుటుంబ సభ్యులను జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పరామర్శించారు. ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, రెడ్లవాడ, నెక్కొండ సొసైటీ చైర్మన్లు జలగం సంపత్ రావు, మారం రాము, మాజీ చైర్మన్ ఆవుల చంద్రయ్య, సర్పంచ్ శ్రీలత ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, ఉపసర్పంచ్ వీరభద్రయ్య, వెంకట నారాయణ, వనం యాకాంతం, శ్రీనివాస్, దగ్గు సంతోష్, రాగూర్ కిషన్, మాలోత్ రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే లేకుండా కు చెందిన రిటైర్డ్ లైన్మెన్ బోనాల సమ్మయ్య కుమారుడు విఠల్ మతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పెద్ది స్వప్న పరామర్శించారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-నెక్కొండ

పత్తిపాకలో అనారోగ్యంతో మృతి చెందిన గాజుల లచ్చమ్మ మతదేహంపై గ్రామ సర్పంచ్ లావుడ్య సరితతిరుమల్ పూలమాల వేసి సంతాపం తెలిపి బాధిత కుటుంబ%శీ%కు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఉప సర్పంచ్ బోడ సురేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉసిల్లపాటి రాజు, కో ఆప్షన్ సభ్యులు సౌమ్య నాయక్, వార్డు సభ్యులు రజితరాము, రమసురేష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ, అనిల్, వెంకటనారాయణ తదితరులు పరామర్శించారు.

యువత చెడు వ్యసానాలకు దూరంగా ఉండాలి

ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి



నవతెలంగాణ-హసన్‌పర్తి

యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్నారు. హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలలో ఆయన సైకిలింగ్ చేస్తూ యువతను కలిసి పలు సూచనలు చేశారు. సమాజంలో యువత పాత్ర కీలకమని యువత చేతుల్లోనే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. సమాజంలో పెరుగుతున్న నేరాలను అదుపుచేయడంలో యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. నేరాలు జరిగినప్పుడు ప్రేక్షక పాత్ర వహించడం కూడా నేరం చేసినదానికంటే పెద్ద నేరమన్నారు. నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు పోలీసులతో సహకరించి నేర రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడాలన్నారు. ఈ సదర్భంగా ఆయన వెంట బీట్ కానిస్టేబుళ్ళు, ఆయా గ్రామాల యువత ఉన్నారు.

ఎడెల్లి సోదరులకు సన్మానం

నవతెలంగాణ-హన్మకొండ

ఎమ్మార్పీఎస్ టీఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో టీఎస్ పోలీస్ లో ఉత్తీర్ణ సాధించిన ఎడెల్లి సోదరులకు ఘన సన్మానం చేశారు. ఫాతిమా నగర్ కాజీపేట్ చెందిన ఎడెల్లి శ్రీకాంత్ అతని తమ్ముడు ప్రశాంత్‌లను సన్మానించారు. 2022 వ సంవత్సరంలో తెలంగాణ పోలీస్ నోటిఫికేషన్ రావడంతో వారు ఉద్యోగ ప్రయత్నాలు చేసి 2023 లో టిఎస్పిఎస్ పోలీస్ రిజల్ట్ లో ఉత్తీర్ణత సాధించినారు ఆదివారం వారికి హనుమకొండ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో ఎడెల్లి సోదరులు శ్రీకాంత్ అతని తమ్ముడు ప్రశాంత్ ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయకుమార్ జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపల్లి ప్రశాంత్ జిల్లా కార్యదర్శి జోసబ్ మండల నాయకులు గిన్నారపు అనిల్ కుమార్ ఏ రాహుల్ జి గోపి డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం మహిళలు,ఆడపడుచులు బతుకమ్మ పండుగ సందర్భంగా వేడుకలు సంతోషంగా జరుపుకునేందుకు అన్ని వర్గాల నిరుపేదలకు ప్రతీ ఏడాది చీరలు పంపిణీ చేస్తున్నదని ఇస్లావత్ తండా సర్పంచ్ రమేష్ నాయక్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ లు అన్నారు.మండలం లోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం చీరలను మహిళలకు, ఆడపడుచులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పీర్యానాయక్, వార్డు సభ్యులు, గిరిజన మహిళలు పాల్గొన్నారు.



సోనియా హామీలతో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సోనియా గాంధీ నోట ఆరు హామీల మాట, తెలంగాణ తల్లి మాట తప్పదని, ఇందుకు రాష్ట్ర ఏర్పాటే నిదర్శనమని చెబుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని గడప గడపకు పేరుతో ప్రారంభించారు. మహిళలకు, రైతులకు, గృహిణులకు, విద్యార్థులకు, రైతు కూలీలకు, కౌలు రైతులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామంటూ ప్రజల వద్ద ప్రమాణాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో పార్టీని అన్ని వర్గాల శ్రేణులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. రోజుకో ఊరిలో, వారానికో మండలంలో మొత్తం నియోజకవర్గమంతా కలియ తిరుగుతూ సోనియా గాంధీ ఇచ్చిన హామీల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి సాంప్రదాయ ఓటు బ్యాంకు ఎంతో కొంత తప్పకుండా ఉంటుంది. దానికి తోడు ఇప్పుడిస్తున్న హామీలు కూడా ప్రజలను ఆకర్షించే స్థాయిలోనే ఉన్నాయని చెబుతున్నారు. అధికార పార్టీ పట్ల, నేతల వ్యవహార శైలి పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాష్ చేసుకోగలిగితే తప్పకుండా ఈ సారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశముందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఓ పక్క ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తూనే ఉంది. నేడో రేపో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముందని అధికార వర్గాల భోగట్టా. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన మరుక్షణం నుండి కోడ్ అమల్లోకి వస్తుంది. అధికార పార్టీ కంటే ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గంలో ప్రచారం విషయంలో కొంత దూకుడుగానే ఉందని చెప్పొచ్చు.

జనగామ మండల నుండే ప్రారంభం : గడప గడపకు కాంగ్రెస్ పేరుతో ఆ పార్టీ నేతలు మూడు రోజుల క్రితం ప్రారంభించిన ప్రచార కార్యక్రమం జనగామ మండలం నుండే ప్రారంభించారు. డిసిసి అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుచరులతో కలిసి గురువారం మండలంలోని వడ్లకొండ, గానుగుపహాడ్ గ్రామాల్లో, ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ఆవాస ప్రాంతాల్లో సోనియమ్మ ఆరు గ్యారెంటీ పథకాల పట్ల కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. శుక్రవారం తరిగొప్పుల మండలంలో పలు గ్రామాల్లో, గిరిజన తండాల్లో ఇదే విధమైన ప్రచారం చేశారు. మాజీ మంత్రి, టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అనుచరులైన పార్టీ శ్రేణులు అదే రోజు జనగామ పట్టణంలోని 10, 11 వార్డుల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవార జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర తమ స్వగ్రామమైన జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్గాలు వేరుగా కొనసాగున్నా పార్టీ ప్రచారాన్ని మాత్రం ప్రజల వద్దకు తీసుకెళ్ళేందుకు పోటీ పడుతున్నారని శ్రేణులు ఆసక్తిగా చర్చించుకుంటున్నాయి. సోనియా గాంధీ ఇచ్చిన హామీలు ఎట్టకేలకు ప్రజలకు చేరుతున్నాయని కార్యకర్తలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గమంతా తిరిగేందుకు ప్రణాళిక : జనగామ నియోజకవర్గమంతా తిరిగేందుకు డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ప్రచార రథాన్ని కూడా తయారు చేయించి గ్రామాల్లో తిప్పుతున్నారు. కరపత్రాల ద్వారా ప్రజలకు ఆరు గ్యారెంటీ హామీల పట్ల అవగాహన కల్పించేందుకు నిత్యం ప్రజల్లో ఉండనున్నట్లు ఆయన వివరించారు. జనగామ నియోజకవర్గంలో జనగామ పట్టణం, మండలంలోని 21 గ్రామ పంచాయతీలతో పాటు, నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట, చేర్యాల, మద్దూరు, ధూళిమిట్ట, కొమురవెళ్లి మండలాలున్నాయి. ఇటీవల కొన్ని గ్రామాన్ని కూడా మండలంగా ప్రకటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామం ప్రతాప్‌రెడ్డి స్వస్థలం. 2001 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన నర్మెట జెడ్పీటీసిగా టిఆర్ఎస్ నుండి గెలుపొందారు. 2004 ఏప్రిల్ 20న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి మండల శ్రీరాములు పై టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొమ్మూరి చేర్యాల శాసన సభ్యులుగా విజయం సాధించిన విషయం తెలిసిందే. అంతే కాకుండా 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో సైతం ఆయన కాంగ్రెస్ అభ్యర్థి పొన్నాల వైశాలిపై గెలుపొందారు. ఆయనకు చేర్యాల పాత నియోజకవర్గమంతా అనుచరులు, బంధువులు, మిత్రులు, స్నేహితుల, పార్టీ కార్యకర్తలున్నందున వారందరికి కలిసి ఆరు గ్యారెంటీ పథకాల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధంగా ఉందని ప్రతాప్‌రెడ్డి వివరించారు.

తెలంగాణ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు

నవతెలంగాణ-నరసింహులపేట

తెలంగాణ రాష్ట్రంలో రక్షణమహిళలకులేకుండా పోయిందని, మండలకాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు రమేష్ అన్నారు. ఆదివారం ఆయనమాట్లాడుతూ దోర్నకల్ పట్టణంలో బాలికపై రమేష్ అత్యాచారానికి పాల్పడిన సంఘటన బాధాకరంగా ఉందని, పోలీసులు కేసునమోదుచేసినిఇంతవరకు తేజావత్‌రమేష్ అరెస్ట్ చేయకపోవడం ఆంతర్యం ఏమిటని ? వెంటనే అరెస్టుచేసి న్యాయస్థానం ముందు హాజరు పరచాలని, తెలంగాణ రాష్ట్రంలోమైనర్ బాలికలపై వేధింపులు ఎక్కువ అవుతున్నాయని, కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చిన వెంటనే, మహిళలకు ప్రత్యేక రక్షణ కవచాలుఉంటాయని అయన తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డ్ కు చెందిన కాటం సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పెద్దగాని సోమయ్య ఆదివారం మతురాలి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అనంతరం ఒక క్వింటా బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరు ఆసరాగా నిలవాలని కోరారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఉండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు అర్బన్ అధ్యక్షులు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి రాజేష్, మండల నాయలు సంతోష్, సోషల్ మీడియా కో కన్వీనర్ శివ, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

పేపర్ బాయ్‌గా పని చేస్తూ కొలువు కొట్టాడు

నవతెలంగాణ-దెస్క్

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన వల్లపు శ్రీకాంత్ తెలంగాణ పోలీస్ ఫలితాలలో సత్తా చాటాడు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకాంత్ ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందిస్తున్నారు. శ్రీకాంత్ నాన్న వల్లపు వెంకన్న వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కొడుకుని పోలీసు ఉద్యోగం కోసం హైదరాబాదులో చదివించాడు. హైదరాబాదులో చదువుతోపాటు పేపర్ బాయ్ గా పనిచేసి ప్రస్తుతం ఉద్యోగం రావడంతో ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో : కత్తి స్వామి

నవతెలంగాణ-గూడూరు

గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టోను తీసుకువెళ్లడమే లక్ష్యమని ప్రతీ కార్యకర్త గ్రామాలలో చురుకుగా పాల్గొని మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు. ఆదివారం గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కత్తి స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజల్లో తీసుకువెళ్లడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, బ్లాక్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ చందు, బ్లాక్ ప్రధాన కార్యదర్శిలు పోలేపాక నాగరాజు, కామగాని చంద్రమౌళి, బ్లాక్ కోశాధికారి ఎండి తాజుద్దీన్, బ్లాక్ కార్యదర్శిలు బీమా గాని శ్రీనివాస్, ఎర్రగట్టు మల్లు, బ్లాక్ కార్యవర్గ సభ్యులు బొప్పిడి సతీష్ రెడ్డి, బైరి వెంకన్న గౌడ్, కొర్ర దేవా, మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు జన్ను రాజు, మూడ్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మానుకోటలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నిరుద్యోగ యువతకు అండగా నిలిచి ఉపాధి కల్పించాలనే మహోన్నత ఆశయంతో సూర్యచంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సూర్యచంద్ర చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కుమార్తె తేజస్వి కుమారుడు సూర్యచంద్ర తెలిపారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు 70కి పైచిలుకు కంపెనీలతో 2500లకు పైగా ఉద్యోగాలతో 9వ తేదీన ఉదయం 9గంటల నుండి 4 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్.ఎస్.సి, ఇంటర్ నుండి మొదలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత వరకు ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హతను బట్టి కమ్యూనికేషన్ స్కిల్స్, అదనపు కంప్యూటర్ నాలెడ్జి అర్హత ఆధారంగా వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపికలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో మార్నేని వెంకన్న, గద్దె రవి, నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పోలీస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో తహసిల్దార్ కార్యాలయ ఎదుట పత్తిపాకకు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి మతి స్థిమితం కోల్పోయి శరీరంపై బట్టలు లేక ఆహార పానీయాలు లేక రోడ్డుపై పడి ఉండగా మానుకోట టౌన్ పోలీస్ స్టేషన్ బ్లూ కోట్ కానిస్టేబుల్ సిహెచ్ వీరన్న, అనిల్ గుర్తించి 108 వాహనంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుడు పత్తిపాకకు చెందిన ప్రసాద్ కాగా కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందుల మూలంగా ఇంటికి దూరమై గత కొంతకాలంగా బిక్షాటన చేస్తున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మారినేని రఘు భవనిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు శంకర్, గుంజ హనుమంతు సహకారం అందించారు. పోలీసులను పలువురు అభినందించారు.

ముదిరాజుల అభివృద్ధి కోసం పాటుపడదాం : తోట రమేష్

నవతెలంగాణ-నెల్లికుదురు

ముదిరాజుల అబివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ఐక్యమత్యంగా ఉండి పోరాడాలని మండల ముదిరాజ్‌ల మెప్ప అధ్యక్షుడు తోట రమేష్ అన్నారు. మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజులు ఆత్మగౌరవ సభకు సుమారు వందమంది ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల అభివృద్ధి కోసం ఏకతాటిపైకి వచ్చి మన హక్కులను సాధించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజుల సంఘం ఉపాధ్యక్షుడు దుస్సా యాకన్నా, సెక్రటరీ బత్తిని మల్లయ్య, కోలా లక్ష్మన్ కోశాధికారి డేగల నవీన్, సోషల్ మీడియా ఇంచార్జి తోట సురేష్, ముదిరాజ్ నాయకులు కోలా సోమయ్య, బత్తిని వెంకన్న, తోట వెంకన్న, తోట నర్సయ్య, నరబోయిన గుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం : యాకేందర్ గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని అఖిల భారత అత్యంత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకేందర్ గౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని గుర్తురు గ్రామంలో సునామీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాకేందర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తెలిపారు. ప్రధాన పార్టీలు బీసీలను ఓటర్లుగానే చూస్తున్నాయనే తప్ప వారికి జనాభా దామాషా ప్రకారం ఎంపీ ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం లేదన్నారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం అత్యంత వెనుకబడిన ప్రజల పార్టీ జాతీయ అధ్యక్షుడు చీకటి భూపాల్ గౌడ్ పార్టీ స్థాపించారని తెలిపారు. బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. రాజకీయాల్లో, సమాజంలో మార్పు కోసం ఓబీసీలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మెర ఎల్లా గౌడ్, మండల అధ్యక్షుడు పంజాల సాయి, నాయకులు మల్లయ్య, శ్రీధర్, అశోక్, ఉప్పలయ్య, సాయిమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా మర్సకట్ల అనిల్ కుమార్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్‌గా మర్సకట్ల అనిల్ కుమార్‌ను నియమించినట్లుగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్ కుమార్ ప్రస్తుతం నెల్లికుదురు కళాశాలలో వక్షశాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనను ఈ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్గా నియమించినట్లు తెలిపారు. గతంలో అనిల్ కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తొర్రూర్‌లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా విధులు నిర్వహించి జిల్లా, యూనివర్సిటీ స్థాయి ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి, సమాజ సేవలో తనదైన పాత్ర పోషిస్తానని, కళాశాలకు వచ్చే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సర్వతోముఖ అభివద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయనను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం అభినందించారు.

విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

గ్రామాల్లో పెరుగుతున్న డెంగీ, మలేరియా - పల్లెల్లో లోపించిన పారిశుధ్యం - పట్టించుకోని అధికారులు




నవతెలంగాణ-నరసింహులపేట

మండల వ్యాప్తంగా పల్లెలు తండాలు జ్వరాల బారిన పడుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాలలో తండాలలో ప్రజలు జ్వరాలతో బాధ పడుతున్నారు. గ్రామంలో రోడ్ల పక్కన పెంటకుప్పల వలన చెత్తాచెదారం పేరుకుపోయింది. పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో విష జ్వరాలు దాడి చేస్తున్నాయి. టైఫాయిడ్, మలేరియా వ్యాధులతో ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. వైద్యాధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అన్ని గ్రామాల పరిస్థితే ఇదే. జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలతో ప్రవేట్ ఆస్పత్రుల్లో ఓపీ సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రికి సీజనల్ వ్యాధుల చికిత్స కోసం వస్తున్న వారే ఎక్కువ. మండలంలోని వివిధ పట్టణాల్లోని పీహెచ్‌సీలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఓపీ సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే డెంగీ, మలేరియా కేసులు నమోదయ్యాయి. ఇవి మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి డెంగీ వైరస్‌లో మార్పులు జరుగుతాయని, ఈసారి డెంగీ కేసులు కొంత ఆందోళన కలిగించే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. సీజనల్ వ్యాధులతో ఆస్పత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. 10 రోజుల కిందటి వరకు రోజూ 500 నుంచి 650 మంది వచ్చేవారు. ఇప్పుడు ఆ సంఖ్య 1,400 వరకు పెరిగిందని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. దీనికి తోడు చాలా పీహెచ్‌సీల్లో వైద్యులు, సిబ్బంది కొరత కూడా వేధిస్తోంది. ఇప్పటికైనా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీల్లో చేస్తున్న పనులు శూన్యమనే చెప్పాలి. దోమల నివారణ కోసం బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ వంటివి కూడా చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మేజర్ పంచాయతీల్లో సైతం ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని పకీర తండా, లోక్య తండా, మధు తండా, అజ్మీర తండా, దుబ్బ తండ, తండవాసులు మా తండాకు వైద్య అధికారులు ఇంతవరకువరకు రాలేదు తండవాసులు, సరిత, మమత అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తండాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తండవాసులు కోరుతున్నారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ మాట్లాడుతూ గ్రామాలలో తండాలలో జ్వరాలు వస్తుంటే కన్నెత్తి చూడడం లేదని అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం వలన ప్రజలు విశ్వ జ్వరాలు డెంగ్యూ మలేరియా జరాలు వచ్చి, ఖమ్మం, వరంగల్, తొర్రూర్, మహబూబాబాద్, ప్రైవేట్ హాస్పిటల్లో పోయి వేల రూపాయలు ఖర్చు అవుతుందని మండల ప్రజలు అంటున్నారు. గ్రామాలలో కనీసం వైద్య శిబిరం ఎక్కడ ఏర్పాటు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వైద్య అధికారులు స్పందించి గ్రామాలు తండాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ చైతన్య



గ్రామాలలో జ్వరాలు వస్తున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ఇబ్బందులు వస్తే దంతాలపల్లి గవర్నమెంట్ హాస్పిటల్‌కు మండల ప్రజలు రావాలని ఆమె కోరారు. గ్రామాల్లో కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జ్వరాలు తదితర టెస్టులు చేసి ఉచిత మందులు పంపిణీ చేస్తున్నట్లు కొన్ని గ్రామాలలో కూడా టెస్టులు చేసి ప్రజలకు సుమారు 200 మందికి మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు దంతాలపల్లి డాక్టర్ చైతన్య తెలిపారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-నరసింహులపేట

ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే బతుకమ్మ చీరలు అని స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేందర్,రెడ్డి, డీలర్ ప్రభాకర్, మాసెట్టి వెంకన్న, గుండాల బిక్షం, మహిళలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

మంత్రి మహమ్మద్ అలీని భర్తరఫ్ చేయాలి

గిరిజన సంఘం జిల్లా నాయకులు కిషన్ నాయక్

నవతెలంగాణ-కురవి

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీని మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోతు కిషన్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారిక కార్యక్రమంలో తన గన్ మెన్ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బాబు నాయక్ చంపపై చేయి చేసుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని, ప్రభుత్వ ఉద్యోగి అని చూడకుండా గిరిజనుల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అయన తెలిపారు. సీఎం కేసిఆర్, కేటిఆర్లు స్పందించి ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీని మంత్రివర్గం నుండి తొలగించి ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహేందర్ రెడ్డికి వాకర్స్ సన్మానం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితుడైన కేసముద్రం క్లబ్ సభ్యుడు అంబటి మహేందర్ రెడ్డిని ఆదివారం కేసముద్రం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అమీనాపురం వాకర్స్ ట్రాక్ వద్ద క్లబ్ అధ్యక్షుడు బచ్చు పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆకర్ష క్లబ్ సభ్యులైన అంబటి డిసిసి ఉపాధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్ క్లబ్ సభ్యులు ఓలం కష్ణమూర్తి, యాకూబ్ రెడ్డి, ఉప్పల యాకాంతం, ఓలం మురళి, తామర కొండ ప్రవీణ్ కుమార్, ఆరుద్రపు శ్రీనివాస్, మడుపు కష్ణమూర్తి, బండి సంపత్ కుమార్, చిదురాల వసంతరావు, కొత్తపల్లి శేఖర్, వెంకటేశ్వర్లు, ఓలం సతీష్, సందీప్, దూది కట్ల రామాచారి, పిన్ని రాము, గిరి పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు అనిల్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర 8వ మహాసభను ఈ నెల 12,13 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మహాసభను విజయవంతం చేయాలని ప్రగతి శీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు అనిల్ అన్నారు. ఆదివారం సంబంధిత పోస్టర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యతల్లో ఉన్న ప్రభుత్వాలు ఏమీ ఎరగనట్టుగా వివరిస్తున్నాయని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడం అంటే జాతి సంపద ను పెంచడమే కానీ వ్యక్తిగత విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ సంతోష్ మధు అనే రణధీర్ రాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

కేసముద్రం రూరల్ : రాష్ట్రంలో నిరుద్యోగుల శాతం తీవ్ర స్థాయికి పెరుగుతుందని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని పీవైఎస్ నాయకులు అన్నారు. అక్టోబర్ 12న మహబూబాబాద్ పట్టణంలో యువకులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని జయప్రదం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో పైండ్ల యాకయ్య, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందాల రంగయ్య, ఇరుగు అనిల్, జంపాల రాము, సుమన్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

వ్యాపార రంగంలో రాణించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

నవతెలంగాణ-మరిపెడ



యువకులు వ్యాపార రంగంలో రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పట్టణ శివారులో ఇస్లావత్ తండ స్టేజి దగ్గర వెంకటేశ్వర హెూటల్‌ను ఆయన ప్రారంభిం చారు. వ్యాపారం పెట్టడమే కాకుండా వాటిని పూర్తిస్థాయిలో నిలుపుకోవాలని దీంతో ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్మన్ సింధూర, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్, తిరుమలాయపాలెం పిఏసిఎస్ చైర్మన్ చావ వేణు, మాజీ ఎంపీపీ జి.వెంకన్న, మరిపెడ మాజీ సర్పంచ్ పాన్‌గోత్ రామ్ లాల్, ప్రొప్రైటర్ వెంకట్రావు, రవికుమార్, వారి కుటుంబ సభ్యులు. మరిపెడ, తిరుమలాయపాలెం, మండలాల్లో చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.